నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్

వాతావరణం
గరిష్ఠం 31.7⁰
కనిష్ఠం 18.9⁰

గురువారం 4, జనవరి 2018 | ntnews.com | ntmbnr.com | పేజీలు : 20

- నిజాం కాలంలో లేని పథకాలు సైతం అమలు
- ఉర్దూ భాషాభివృద్ధికి ప్రత్యేక రెసిడెన్షియల్స్
- గత పాలకులు ఓటు బ్యాంక్‌గా చూశారు
- కాంగ్రెస్ హయాంలో ముస్లింల వెనుకబాటు
- ఇమాం, మౌజాన్‌లకు గౌరవ వేతనాలిస్తున్నాం
- రంజాన్‌కు నూతన వస్త్రాలు అందించాం..
- సీఎంకు మైనార్టీలు రుణపడి ఉంటారు
- డిప్యూటీ సీఎం మహమూద్ అలీ



20 సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ

మైనార్టీల సంక్షేమానికి కృషి

మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబర్చారు. ఉర్దూ భాషాభివృద్ధికి ప్రత్యేక రెసిడెన్షియల్స్ స్కూళ్లను ఏర్పాటు చేశాం.. అన్ని వర్గాల అభివృద్ధి కోసం నిజాం కాలంలో లేని అద్భుత పథకాలను ప్రవేశపెట్టారు. గత పాలకులు ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకున్నారు. కాంగ్రెస్ హయాంలో వెనుకబడ్డారు. అయితే తెలంగాణ సర్కారు మాత్రం పెద్దపీట వేసింది. ఇందులో భాగంగానే ఇమాం, మౌజాన్‌కు వేతనాలిస్తున్నామని డిప్యూటీ సీఎం మహమూద్ అలీ పేర్కొన్నారు. కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఇమాం, మౌజాన్‌లకు సీఎం ప్రకటించిన గౌరవ వేతనాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన హాజరై మాట్లాడారు.

- కొడంగల్, నమస్తే తెలంగాణ/కోస్గి

కిక్కే.. కిక్కు





- భారీగా మద్యం అమ్మకాలు
- ఉమ్మడి జిల్లాలో మూడు నెలల్లోనే రూ.314 కోట్ల మద్యాన్ని తాగేశారు..
- ఇయర్ ఎండింగ్ వేడుకల్లో ఏరులై పారిన మద్యం
- డిసెంబర్ 31 రోజే రూ.5 కోట్ల అమ్మకాలు
- ఒక్క పాలమూరు జిల్లాలోనే రూ.3.4 కోట్ల మద్యం సేల్..
- అక్టోబర్‌లోనే అత్యధికంగా..
- కనిపించని ధరల పెంపు ప్రభావం
- గతేడాది డిసెంబర్‌తో పోల్చితే రూ.16 కోట్లు అదనంగా..
- ఉమ్మడి జిల్లాలో 164 వైన్స్ షాపులు

11

మద్యం వ్యాపారం జిల్లాలో జోరందుకుని కాసులు కురిపిస్తున్నది. ఈసారి రికార్డు స్థాయిలో విక్రయాలు జరిగాయి. ఇటీవల ధరలు పెరిగిన నేపథ్యంలో అమ్మకాలపై ప్రభావం ఉంటుందని భావించిన అధికారుల అంచనాలు తారుమారు అయ్యాయి. గడిచిన మూడు నెలల్లోనే ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా రూ. 314 కోట్ల విలువైన మద్యాన్ని తాగేశారు. డిసెంబర్ 31వ తేదీ రోజే రూ.5 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. ఒక్క పాలమూరు జిల్లాలోనే ఈ ఒక్కరోజే రూ.3.4 కోట్ల అమ్మకాలు జరిగాయంటే దీన్ని బట్టి మద్యం ప్రియులు ఎలా తాగేసి జోష్ చేశారో ఇట్టే అర్థం అవుతున్నది. అయితే కొత్త వైన్ షాపులు ప్రారంభమైన ఈ మూడు నెలల్లో అక్టోబర్ నెలలోనే అమ్మకాలు అధికంగా జరిగాయి. గతేడాది డిసెంబర్ చివరి వారంతో పోల్చితే ఈసారి రూ.16 కోట్లు అదనంగా అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ లెక్కలు చెబుతున్నాయి.

- మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి



ప్రభుత్వ నిర్ణయం.. నిండు తెలుగుదనానికి మార్గం

- జీవిత సంఘర్షణలోంచే రచనలు రావాలి
- పుస్తకానికి విలువను ఇచ్చేవారే.. పండితులుగా రాణిస్తారు..
- సాహితీవేత్త మృత్యుంజయుడు
- జిల్లా కేంద్రంలో తెలుగు సాహిత్య సదస్సు

08



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

03

అభివృద్ధే ఏకైక లక్ష్యం కావాలి

- డబుల్‌బెడ్రూం నిర్మాణంలో వేగం పెంచండి
- అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి
- పాలమూరు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- పనుల్లో అలసత్వం వహించొద్దు
- జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

రైతు సంక్షేమమే ధ్యేయం

- రైతుల మేలు కోరే విధంగా సంస్కరణలు
- పండిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తాం..
- మార్కెటింగ్ శాఖకు వన్నె తెచ్చిన హరీశ్‌రావు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి
- మంత్రి సమక్షంలో టీఆర్‌ఎస్‌లోకి 270 మంది

18వ పేజీలో..





సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

ఈనామ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి..

మహబూబ్‌నగర్

ntnews.com ntmbnr.com





సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సావిత్రీబాయి పూలే జీవితం..
స్ఫూర్తి దాయకం

మహబూబ్‌నగర్ రూరల్ : సతీ సహగమనాన్ని ప్రాచీన కాలంలోనే వ్యతిరేకించిన సావిత్రీబాయి పూలే జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని మండల విద్యాశాఖాధికారిణి స్వర్ణలత అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, వై.వి.రావు, ప్రధాన కార్యదర్శి శ్యాం బాబు, జీహెచ్‌ఎం వెంకటమ్మ, నారాయణమ్మ, కళావతి, విజయనిర్మల, రఘు, పెద్దిరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజమోహన్‌రెడ్డి, ఖాజా, అనంతరాములు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ధర్మాపూర్ జిల్లా ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం బైకని బాలుయాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని టీమాస్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి వామపక్ష పార్టీల పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు బొల్లె చంద్రకాంత్, కురుమూర్తి, జలజం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

4వ రెవెన్యూ వార్డు ఎదిరలో..

స్టేషన్ మహబూబ్‌నగర్ : పట్టణంలోని ఎదిర 4వ రెవెన్యూ వార్డులో సావిత్రిబాయి పూలే 186వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శివశంకర్, గ్రామస్తులు సూద నర్సింహులు, హన్మంతు, వెంకటయ్యగౌడ్, రవిశంకర్, ఎల్లయ్య, కృష్ణ, రాములు, అమర్నాథ్‌రెడ్డి, బుడ్డయ్య, రజినీకాంత్‌రెడ్డి, నారాయణ, బాలయ్య, బాల్‌చందర్, బాలస్వామి ఉన్నారు. అదేవిధంగా ఎదిర ఉన్నత పాఠశాలలోసావిత్రిబాయిపూలే జయంతిని జరిపారు.

ఆయా కళాశాలలో..

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి వొకేషనల్ జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్‌కుమార్ తదితరులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఒమేరా సయీద్, అధ్యాపకులు మంజుల, రాజేందర్‌జీ, పుష్పలత, రాజేశ్వరి, అపర్ణ చతుర్వేది తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో పీయూ వైస్ ఛాన్సలర్ రాజారత్నం, కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి, వివిధ విశ్వ విద్యాలయాల నుంచి తరలివచ్చిన ప్రొఫెసర్లు, ఎంవీఎస్ కళాశాల అధ్యాపకులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను చైతన్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలే చిత్రపటానికి ప్రొఫెసర్ మనోజ, సామాజిక కార్యకర్త బాబుల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పూలే సేవలు చిరస్మరణీయం

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : సావిత్రీబాయి పూలే చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని డీఆర్‌వో వెంకటేశ్వర్లు అన్నారు. బాలుర కళాశాలలో బీసీ వసతిగృహ విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల సందర్భంగా ముగింపు కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి విద్యాసాగర్, సహాయ సంక్షేమాధికారి నిర్మలాదేవి, టీజీవో రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణగౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కటికె రాము పాల్గొన్నారు.



కోడూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో..



నివాళులర్పిస్తున్న డీఆర్‌వో వెంకటేశ్వర్లు



ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో..

పాఠ్యాంశాలలో..
ప్రతి అంశం ముఖ్యమైదే : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : పాఠ్యాంశాలలో ప్రతి అంశం ముఖ్యమైదేనని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో పాలమూరు యూనివర్సిటీలో సోషల్ వర్క్ మాస్టర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు చదువులో భాగంగా ఫీల్డ్‌వర్క్ చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి పాఠ్యాంశానికి సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన కల్పించుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో నూతన అంశాలను గుర్తించాలని, మాతా శిశు సంక్షేమం, పరిశుభ్రత, వ్యవసాయ అనుబంధ రంగాలు, వాటర్ మేనేజ్‌మెంట్, హెల్త్ అండ్ న్యూట్రిషన్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ కృష్ణాదిత్య, డీడబ్ల్యూవో శంకరాచారి, డీఎంహెచ్‌వో రజినీ, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు నటరాజ్ ఉన్నారు.

కలెక్టర్‌కు జడ్పీ సీఈవో శుభాకాంక్షలు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు జడ్పీ సీఈవో కొమురయ్య పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతామని జడ్పీ సీఈవో కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

ఇసుకను అందుబాటులో ఉంచాలని వినతి



కలెక్టర్, ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న మేస్త్రీలు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జిల్లాలో భవన నిర్మాణాల కోసం ఇసుకను అందుబాటులో ఉంచాలని పలువురు మేస్త్రీలు కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌లకు విన్నవించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్, ఎమ్మెల్యేలను కలిసి ఇసుక కొరత వల్ల ఏర్పడుతున్నన సమస్యలను వారు వివరించారు. పాలమూరు ఇసుక సాండ్ విధానం బాగున్నప్పటికీ పలు చోట్ల ఇసుక రవాణా ఆగిపోయిందని తెలిపారు. రామన్‌పాడు నుంచి ఇసుక తీసుకోవాలని అనుమతులు ఇచ్చారని, దీనివల్ల ఎంతో వ్యయప్రయాసాలకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుకను అందుబాటులో ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇసుకను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఆయా వాగుల్లో నీటి నిల్వ ఉండడంవల్ల ఇసుక రవాణా ఆగిపోయిందని తెలిపారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకొని ఇసుక సమస్య ఏర్పడకుండా చూస్తామన్నారు.

యోగాసనాలతో రుగ్మతల నుంచి విముక్తి



మాట్లాడుతున్న ఏపీడీ మల్లికార్జున్‌రావు

మహబూబ్‌నగర్ రూరల్ : ఉరుకుల, పరుగుల జీవితంలో ఉద్యోగులు పలు మానసిక రుగ్మతలకు గురవుతున్నారని డీఆర్‌డీఏ ఏపీడీ మల్లికార్జున్‌రావు అన్నారు. బుధవారం బండమీదిపల్లిలోని డ్వామా కార్యాలయంలో డీఆర్‌డీఏ డ్వామా ఉద్యోగులకు నిర్వహించిన యోగా శిబిరంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా ఎక్కువ గంటలు పనిచేసే వారికి తప్పనిసరిగా యోగాసనాలు వేయాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం వల్ల వచ్చే రుగ్మతల నుంచి విముక్తి పొందుతారన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర
క్యాలెండర్లను ఆవిష్కరించిన కలెక్టర్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : టీజీవో, డీఆర్‌డీఏ తదితర సంఘాల సభ్యులు రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను బుధవారం జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా సంఘాల నాయకులతో మాట్లాడుతూ నూతనోత్తేజంతో జిల్లా అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జేసీ కృష్ణాదిత్య, డీఆర్‌వో వెంకటేశ్వర్లు, టీజీవో రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణగౌడ్, డీఆర్‌డీఏ అధికారులు ఉన్నారు.

ఉపాధి హామీలో..
మేట్ల వ్యవస్థను కొనసాగించాలి

మహబూబ్‌నగర్ రూరల్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో మేట్ల వ్యవస్థను కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేట్ల వ్యవస్థను తొలగిస్తే ఎంతో మంది జీవితాలు రోడ్డున పడుతాయన్నారు. అదేవిధంగా రేషన్ లబ్ధిదారులకు నగదు బదిలీ ద్వారా నేరుగా డబ్బులు అకౌంట్‌లో జమ చేయకుండా రేషన్ షాపులు కొనసాగించాలని కోరారు. దీంతో రేషన్ డీలర్ల సమస్య కూడా పరిష్కారమవుతుందని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మోహన్ తదితరులు ఉన్నారు.

తెలుగు యువత క్యాలెండర్ ఆవిష్కరణ

స్టేషన్ మహబూబ్‌నగర్ : తెలుగు యువత నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎం.చంద్రశేఖర్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్పీ.వెంకటేశ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పూర్వవైభవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు షౌకత్‌అలీ, జిల్లా తెలుగు యువత నాయకుడు దర్పల్లి హరికృష్ణ, నాయకులు సూర్యనారాయణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



విన్నర్ బాలికల జట్టుకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని డీఆర్‌వో వెంకటేశ్వర్లు అన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి మహబూబ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతిగృహాల విద్యార్థులకు బుధవారం స్థానిక బాలుర కళాశాల మైదానంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌వో హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంక్షేమాధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ మహిళల విద్యకోసం సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, నిర్మలాదేవి, కృష్ణాచారి, నర్సింహులు, శ్రీధర్, యాదయ్య, పీఈటీలు నిరంజన్‌రావు, మొగులాల్, రమేష్, పుష్ప. అరుణజ్యోతి, ఉమా, సునీల్ ఉన్నారు.

పదోన్నతులు కల్పించాలని వినతి

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ బుధవారం ఆ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టు పరిధిలో ఉన్న వీఆర్‌ఏల పదోన్నతులను నిలిపివేసి అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. కొన్నేళ్లుగా పదోన్నతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేవారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ బహుదూర్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధే ఏకైక లక్ష్యం కావాలి

- డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచండి
- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- పనుల్లో అలసత్వం ఉండొద్దు
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : అభివృద్ధే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుదామని కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత గూటిని కల్పించేందుకు నిర్మిస్తున్న రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడ ఎన్ని డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, తదితర విషయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరణపై సంబంధింత అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. అవసరమైన ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బైపాస్ రోడ్డు పనుల్లో కూడా వేగం పెంచాలని సూచించారు.

అందరూ చెప్పకునే స్థాయిలో అభివృద్ధి జరగాలి

నియోజకవర్గంలో అభివృద్ధి అందరూ చెప్పుకునే స్థాయిలో జరగాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌తోపాటు సంబంధిత అధికారులను ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. అధికారులు తమ ఇంటి నిర్మాణం కోసం ఎలా అయితే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారో నిరుపేదలకు అందజేస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంలో అంతే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. నియోజకవర్గంలో ఇండ్ల నిర్మాణం కోసం ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అభివృద్ధే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. బైపాస్ రోడ్డు విస్తరణ పనులు ఎస్‌వీఎస్ నుంచి క్రిస్టియన్‌పల్లి వరకు వేగవంతం చేయాలని చెప్పారు. అక్కడక్కడ కొన్ని చిన్న సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని పనుల్లో వేగం పెంచాలన్నారు.

ప్రణాళికలతో ముందుకు సాగుదాం

వీరన్నపేట, దివిటిపల్లి, క్రిస్టియన్‌పల్లి, పాతపాలమూరు, పాతకోటలో నిర్విరామంగా జరుగుతున్న డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం పెరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇండ్ల నిర్మాణాలు అధికంగా నిర్మించి మరింత మందికి అందించేందుకు చర్యలు తీసుకుందామన్నారు. ఇండ్ల నిర్మాణాలు ఈనెల చివరి నాటికి లాటరీ తీసే విధానం చూడాలన్నారు. క్రిస్టియన్‌పల్లిలో ఫేస్-2 పనులకు అవసరమైన టెండర్లు ఎంత వరకు వచ్చాయన్నారు. రెండు పడక గదుల ఇండ్లు లబ్ధిదారులకు అందజేసిన వాటిలో నీటి కొరత ఉందని తమ దృష్టికి వచ్చిందని, వెంటనే యుద్ధ ప్రాతిపదికన నీటి కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీనారాయణ, ఆర్‌అండ్‌బీ ఈఈ, ఎస్ఈ, పంచాయతీరాజ్, హౌసింగ్ పీడీ రమణరావు, తహసీల్దార్ ప్రభాకర్, సర్వేయర్లు, సంబంధింత అధికారులు ఉన్నారు.

గొప్ప వైతాళికురాలు సావిత్రీబాయి పూలే



సావిత్రీబాయి పూలేకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ రూరల్ : ఆడపిల్లలకు చదువెందుకన్న రోజులలో తాను చదువుకోవడమే కాకుండా తన తోటి మహిళా సమాజాన్ని విద్యవైపు మళ్లించిన గొప్ప వైతాళికురాలు సావిత్రీబాయి పూలే అని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని భగత్‌సింగ్ విగ్రహంవద్ద సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీ సహగమనాన్ని వ్యతిరేకించి తోటి మహిళలను రక్షించిందన్నారు. సత్యశోధక్ సమాజాన్ని ఏర్పాటు చేసి దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలను విద్యావంతులుగా చేయడానికి తన జీవితకాలం కృషి చేశారన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ రాధాఅమర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బెక్కం జనార్దన్, అమరేందర్ రాజు, వైస్ చైర్మన్ కుర్వ రాములు, కౌన్సిలర్లు కోరమోని జ్యోతి, పుష్పరాజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీతా రామాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి చర్యలు

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం : హన్వాడ మండలం చిన్నదర్పల్లి గోర్తిగట్టుపై ఉన్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గ్రామస్తులు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన యాగ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన యాగంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్నివిధాలా చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ యాదయ్య, టీఆర్ఎస్ నాయకులు అమర్, శ్రీనివాస్‌యాదవ్, రమేష్ ఉన్నారు

రైల్వేలైన్ పనులను వేగవంతం చేయాలి : పేట సబ్ కలెక్టర్

మక్తల్, నమస్తే తెలంగాణ : మునీరాబాద్- కృష్ణ నూతన రైల్వేలైన్ పనులను వేగవంతం చేయాలని నారాయణపేట సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య అన్నారు. మక్తల్‌లో రైల్వే లైన్ కోసం సేకరించిన భూములను బుధవారం పరిశీలించారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మునీరాబాద్-కృష్ణ నూతన రైల్వే లైన్ దేవరకద్ర నుంచి మక్తల్ మండలం జక్లేర్ వరకు పూర్తయి రైలు వినియోగంలోకి రావడంవల్ల ప్రయాణికులకు రైలు సౌకర్యం ఏర్పడిందన్నారు. జక్లేర్ నుంచి ఎడవల్లి, కాచ్‌వార్ గ్రామాల్లో రైల్వే పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. మక్తల్ పరిధిలో రైల్వేలైన్‌కు కావాల్సిన భూములను పరిశీలిస్తున్నామన్నారు. రైల్వే లైన్ కోసం తీసుకునే భూములకు పరిహారం అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైల్వే లైన్ కోసం సేకరించిన భూముల్లో రైతులు పంటలు సాగు చేయకుండా ఉండేవిధంగా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఓంప్రకాష్, సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్‌వో రాజు, రైల్వే అధికారులు ఉన్నారు.



రైల్వేలైన్ భూములను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య

మహబూబ్‌నగర్ పురపాలక సంఘం

File No. B3/2719/2017, **Date: 02-01-2018**

బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా పట్టణ ప్రజలకు మరియు వ్యాపారస్థులకు తెలియజేయునది ఏమనగా, ఫైలు నెం. బి3/2719/2017, తేది: 30-11-2017 ద్వారా నమస్తే తెలంగాణ తెలుగు దినపత్రిక, మహబూబ్‌నగర్ జిల్లా ఎడిషన్ యందు తేది: 02-12-2017 నాడు, ఈ దిగువ తెలిపిన షాపుల యొక్క లీజుదారులు అద్దెల బకాయిలు మొత్తం, తేది: 08-12-2017 వరకు చెల్లించవలసినదిగా, పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది, ఇంకా ఈ క్రింది చూపబడిన కొంత మంది షాపు లీజుదారులు, ఎలాంటి బకాయిలు చెల్లించలేదు, అట్టి బకాయి షాపు లీజుదారులు వేలం పాట ముందే అనగా తేది: 09-01-2018, మొత్తం బకాయిలు చెల్లించినచో, అట్టి షాపును బహిరంగ వేలం పాట యందు రద్దు పరచబుడును.

కావున ఈ దిగువ తెలిపిన షాపులను లీజు, రద్దు చేస్తు మరియు డిపాజిట్ అమౌంట్‌ను ఉన్నది ఉన్నట్టుగా షరతులకు లొబడి నెలసరి అద్దె ప్రాతిపదికన, కేటాయించుటకు మహబూబ్‌నగర్ పురపాలక సంఘం కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించుటకు నిర్ణయించడమైనది
బహిరంగ వేలము లో పాల్గొనుటకు దరఖాస్తు సమర్పించుటకు చివరి తేది: 10-01-2018, మధ్యాహ్నం 5-00 గం॥ల వరకు బహిరంగ వేలము తేది: 12-01-2018, సమయం: 11-00 గం॥లకు మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు నిర్వహించబడును.

క్రమ సంఖ్య	షాపు నెం.	వైశాల్యం (పొడువు X వెడల్పు) చదరపు అడుగులు	మొత్తం వైశాల్యం చదరపు అడుగులు	గుడ్ విల్ (రూపాయలు)	నెలసరి అద్దె మరియు అదనంగా సర్వీస్ ట్యాక్స్	రూల్స్ ప్రకారంగా కేటాయించబడిన షాపులు
1	2	3	4	5	6	7
1	F15	12.0 x11.2	134.40	100000	4013	జనరల్
2	F16	12.0 x11.2	134.40	100000	4013	జనరల్
3	F17	12.0 x11.2	134.40	100000	4013	జనరల్
4	F19	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
5	F29	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
6	F36	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
7	F37	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
8	F38	21.0 x11.2	235.20	150000	6019	జనరల్
9	F39	17.3 x12.20	211.06	150000	6019	జనరల్
10	F45	21.0 x11.2	235.20	150000	6019	జనరల్
11	F49	21.0 x11.2	235.20	150000	6019	జనరల్
12	S16	24.6 x12.1	297.66	150000	6955	షెడ్యూల్ కులములు
13	N6	20.0 x11.20	224.00	150000	6019	షెడ్యూల్ కులములు
14	N7	20.0 x12.40	248.00	150000	6019	షెడ్యూల్ కులములు
15	N9	16.5 x11.60	191.40	100000	5010	షెడ్యూల్ తెగలు
16	N10	16.2 x12.10	196.40	100000	5500	జనరల్
17	N14	23.1 x12.10	279.51	125000	6955	జనరల్
18	N15	23.1 x12.10	279.51	125000	6955	జనరల్
19	N17	24.6 x12.10	297.66	150000	6955	జనరల్
20	K 6/2	23.80 x12.10	287.98	150000	6955	షెడ్యూల్ తెగలు
		Padmavathi Colony (beside SBH Bank)				
21	5	17.0 x10.00	170.00	100000	7323	జనరల్
22	10	17.00 x10.00	170.00	100000	7323	జనరల్

వేలము నిబంధనలు

1. పై పట్టిక కాలమ్ నెం.5లోచూపించిన గుడ్‌విల్ డబ్బులు, శ్రీయుత కమీషనర్, మహబూబ్‌నగర్ పురపాలక సంఘం పేర ఏదైన జాతీయ బ్యాంకులో తీసిన డిమాండు డ్రాఫ్టును నిర్ధారిత దరఖాస్తుతో పాటు జతచేసి పైన చూపిన దరఖాస్తు సమర్పణ తేదిలలో మున్సిపల్ కార్యాలయములో సమర్పించి రశీదు పొంది, ఆయా దుకాణములకు నిర్ణయించిన బహింరగ వేలము తేది మరియు సమయమున జరుగు వేలము పాటలో పాల్గొనవలెను.
2. దరఖాస్తుతో పాటు (1) నివాస ధృవీకరణ పత్రము లేదా రేషన్ కార్డు (2) కుల ధృవీకరణ పత్రము (3) నో డ్యూ సర్టిఫికేట్.
3. వేలములో ఎక్కువ మొత్తంకి షాపు దక్కించుకొనటువంటి వారు ధృవీకరణ పొందిన రోజు నుండి 7 దినములలో పాట పాడినటువంటి నెలసరి అద్దె ఆరు 6 మాసములకు అడ్వాన్సు రూపములో మరియు గుడ్‌విల్ అమౌంట్‌తో పాటు కార్యాలయములో చెల్లించి రశీదు పొందవలెను. లేని యెడల దరావత్తు సొమ్ము వాపసు ఇవ్వబడదు.
4. షాపు కేటాయింపు పత్రము పొందిన తేది నుండి 30 రోజులలో లీజ్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ శాఖ వారి ద్వారా విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెను మరియు షాపు కేటాయింపు పత్రము పొందిన 7 రోజులలో లీజ్ డీడ్ రిజిస్ట్రేషన్ సంబంధించి వేలములో నిర్ణయించబడి నెలసరి అద్దె ప్రకారము 9 సం॥ల అద్దె విలువ పై 1 శాతం రుసుమును స్టాంప్ డ్యూటి మరియు రిజిస్ట్రేషన్ నిమిత్తము పురపాలక సంఘ కార్యాలయములో విధిగా చెల్లించవలెను.
5. వేలములో నిర్ధారించబడిన నెలసరి అద్దెను ప్రతి నెల విధిగా 10వ తారీఖు లోపు చెల్లించవలెను. నిర్ణీత గడువు నుండి 30 రోజులలో అద్దె చెల్లించని యెడల లీజు రద్దు చేయబడును.
6. వేలములో పాల్గొనువారు పురపాలక సంఘంకు ఎలాంటి బకాయి ఉండరాదు.
7. వేలములో ఎటువంటి కారణము తెలుపకుండా రద్దు పరచి తిరిగి వేలము వేయుటకు మరియు వేలమును వాయిదా వేయుటకు కమీషనర్ గారికి అధికారము కలదు.
8. ఇట్టి వేలము కౌన్సిల్ ఆమోదమునకు లోబడి యుండును.
9. బహిరంగ వేలములో ఎక్కువ మొత్తము పాట పాడిన వారికి వేలము పాట హక్కు వర్తింపుచేయబడును.
10. వేలము షాపు పొందిన వారు ఎట్టి పరిస్థితులలో కూడ ఇతరులకు సబ్ లీజు / కిరాయి ఇవ్వకూడదు.
11. అగ్రిమెంటులోని నిబంధనలను అతిక్రమించిన యెడల ఏ విధమైన ముందస్తు నోటీసు లేకుండా లీజును రద్దు పరిచి తిరిగి వేలము వేయు అధికారము కమీషనర్ గారికి ఉండును.
12. మిగతా వివరములు కార్యాలయము పనివేళలో తెలుసుకొనవచ్చును.
13. వేలములో పాల్గొనదలచిన వారు రూ.100/-లు కార్యాలయములో చెల్లించి దరఖాస్తు ఫారము పొందగలరు.
14. ఒక షాపులో విజయవంతంగా బిడ్ గెలిచిన వారు మరొక షాపు వేలములో పాల్గొనుట నిషేదించనైనది.
15. ప్రభుత్వము అనుమతించిన వ్యాపారములు మాత్రమే చేయవలెను.
16. మున్సిపల్ చట్టము నిషేధించిన వ్యాపారములు కూడా పై షాపులలో నిర్వహించరాదు.
17. ప్రభుత్వ ఉద్యోగి / మున్సిపల్ ఉద్యోగులు షాపు బహిరంగ వేలములో పాల్గొనుటకు అనర్హులు.
18. నెలసరి అద్దెపై సర్వీసు చార్జీలు సెంట్రల్ ఎక్స్‌చేంజ్ వారికి చెల్లించుటకు మరియు ఇతర ట్యాక్స్‌లు ప్రభుత్వము వారిచే విధించునటువంటివి అదనముగా చెల్లించాలి.

సం/- కమీషనర్
మహబూబ్‌నగర్ పురపాలక సంఘం

సంఘసంస్కర్త ..
సావిత్రీబాయిఫూలే..

• ఘనంగా పూలే 187వ జయంతి

మక్తల్‌టౌన్ : సమాజంలో అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మా సావిత్రీబాయిపూలే 187వ జయంతిని మక్తల్ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రజాసం ఘాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. పట్ట ణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళాఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లా డుతూ దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రీబాయి పూలే అని, బాలి కలు, మహిళల చదువు కోసం జీవితాంతం పరితపించిన మహనీయురాలని కొనియా డారు. బీఎస్పీ, టీవీవీ, తెలంగాణ విద్యార్థి వేదిక ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. అక్షర హైస్కూల్‌లో ఆమె చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. చిన్నారులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కోరె మారెప్ప, కర్రెం బాల్ రాజు, వాకిటి ఆంజనేయులు, ఆదిలింగప్ప, నరేందర్, వెంకటేశ్ తోపాటు టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు మద్దిలేటి, రఘు, సూర్యచంద్ర, భరత్, దత్తు, హైమావతి, ఉపాధ్యాయులు నాగరాజు, కతలయ్య, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ నారాయణ, రాజే శ్వరి, డైరెక్టర్ ధర్మరాజు, ప్రిన్సిపాల్ రాఘ వేందర్ రెడ్డి, వనజ, స్వప్న, కళావతి, పీఈటీ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ రూరల్‌లో..

భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యా యురాలు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే 187వ జయంతిని పురస్కరించు కుని మండలంలోని కర్ని ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలో వేడుకలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించి విద్యారంగ అభివృద్ధికి ఆమె చేసిన కృషిని కొనియాడారు. అనంతరం ఆమె జీవిత విశేషాలపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందిం చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డీ.చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు సుభద్ర, అశోక్, తిరుమల, శ్రీలత, ముదిరాజ్ మహాసభ నాయకులు గాసం నర్సింహ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నర్వలో..

మండలకేంద్రంతో పాటు మండలం లోని కల్వాల గ్రామ పంచాయతీ కార్యాల యంలో, పాతర్‌చేడ్, ఉందెకోడ్, కల్వాల, పెద్దకడ్మూర్ ఉన్నత పాఠశాలలతో పాటు లంకాల, యాంకి, రాంపూర్, కుమార్‌లిం గంపల్లి, రాయికోడ్, సీపూర్ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో బాల్‌రాజ్, జీహెచ్‌ఎంలు విజయభాస్కర్ రెడ్డి, అడమ్స్, శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ మ ండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ ప్రమీల, హెచ్‌ఎం ప్రసన్న కుమారి, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అక్షరస్కూల్‌లో.. చిన్నారుల మధ్య పూలే జయంతి వేడుకలు ..



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



టీవీవీ ఆధ్వర్యంలో నివాళి అర్పిస్తున్న దృశ్యం



నర్వ ఉన్నత పాఠశాలలో

నామినేషన్ల పరిశీలన

నర్వ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని కన్మ నూర్ గ్రామ పంచాయతీపరిధిలోని ఎంపీటీసీ స్థానానికి దాఖలైన నామినే షన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, ఎంపీడీవో రాఘవులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కన్మనూర్ గ్రామపంచాయతీ ఎంపీటీసీ స్థానానికి సంబంధించి నోటిఫికేషన్‌లో భాగంగా నామినేషన్ల స్వీకరణ పూర్తి కావడంతో దాఖలైన నామినేషన్లను పరిశీలించారు. గాజుల య్యతండాకు చెందిన చిలకమ్మ, కన్మనూర్‌కు చెందిన ఉమాదేవి, గోవిం దమ్మ, బుజ్జమ్మ, బుజ్జిలు నామినేషన్లను దఖాలు చేశారు. మొత్తం 5 నామి నేషన్లు దాఖలైనట్లు తెలిపారు. వీటిలో ఎవరివి కూడా తిరస్కరణకు గురి కాలేదని పేర్కొన్నారు. 4న ఫిర్యాదుల స్వీకరణ, 6న ఉప సంహరణ, అభ్య ర్థుల ప్రకటన, 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, 12న రిపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు, ప్రకటన ఉంటుందన్నారు.

నేటి నుంచి యోగా శిక్షణ తరగతులు

మక్తల్ టౌన్ : మక్తల్ పట్టణంలో రిషీ విజ్ఞాన కేంద్రం యోగా బ్రహ్మ రుషి ప్రభాకర్ గురూజీ ఆధ్వర్యంలో సిద్ధ సమాధి యోగా శిక్షణా తరగతులు గురువారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ పారా మెడికల్ కాలేజీలో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 6.30 నుంచి 8.30 వరకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. విద్యార్థులు, ఉద్యోగస్తులు, మహిళలకు యోగాసనాలతో పాటు శారీరక, మానసిక, ఆధ్యాత్మికతలపై ఉపదేశం ఉంటుందని తెలిపారు. ఇట్టి శిక్షణా తరగతులను పట్టణ ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోండి

నర్వ : పశువులకు విధిగా గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలని పశువైద్యాధికారి అశోక్ సూచించారు. బుధవారం మండలంలోని రాయి కోడ్, రాజుపల్లి గ్రామాల్లో పశువులకు నర్వ పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో రాయితీ టార్పలిన్లు

నర్వ : రాయితీపై రైతులకు అందించేందుకు టార్పలిన్‌లు వ్యవసాయశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్లు ఏవో వినయ్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రాయితీపై రూ. 1250 చొప్పున టార్పలిన్‌లను అందజే స్తున్నట్లు వివరించారు. ఇందుకు మండలానికి 300 మంజూరైనట్లు తెలి పారు. ప్రతి గ్రామానికి 15 చొప్పున ఆయా గ్రామ పంచాయతీలు తీర్మానం చేసి రైతులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఏఈవోలు వెంకట్ రాములుగౌడ్, మహేష్, కతలప్పలు పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలి

మక్తల్‌టౌన్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకువెళ్లాలని ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్న మందకృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం తగదని, వెంటనే విడుదల చేయా లని కోరారు. లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమా లను ఉధృతం చేస్తామన్నారు. అంతకుముందు మక్తల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడిసె వెంక టయ్య, నారాయణ, కర్రెం అంజి, జిర్గల్ నగేశ్, అర్జున్ రాజు, భీమేష్, మారుతి, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

మక్తల్ టౌన్ : మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాస గృహంలో బుధ వారం చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేతులమీదుగా పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. క్యాలెండర్, డైరీతోపాటు ఆయుత ధర్మదీక్షకు సంబంధిం చిన పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివా స్‌రెడ్డి ,ఎంఈవో లక్ష్మీనారాయణ, మార్కెట్‌కమిటీచైర్మన్‌నర్సింహాగౌడ్, అ నుగొండ సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు కతల య్య, వెంకట్రాములు, తిరుమల్‌రావు, రాంగోపాల్,లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.



పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఊట్కూర్ : విద్యార్థులకు క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణయ్య గౌడ్ అన్నారు. స్వామి వివేకానంద జయంత్యుత్సవాల్లో భాగంగా బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఏబీవీపీ నగర అధ్యక్షుడు యం. భరత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కృష్ణయ్యగౌడ్, తపస్ మండల శాఖ గౌరవ అధ్యక్షుడు నర్సింగప్ప, అధ్యక్షుడు నర్సింహ ముఖ్య అతి థులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. అంతకు ముందు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూజలు చేసి నివాళులర్పించారు. స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిం చిన కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం జగన్నాథ్‌రావు, బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శు లు లక్ష్మణ్, రమేష్, ఉత్తేజ్, అశోక్, ఉపాధ్యాయులు అబ్దుల్ రవూఫ్, రవికుమార్, పారిజాత, పీడీ నర్సింహులు పాల్గొన్నారు.

సెలవులో వ్యవసాయ అధికారి

నర్వ : వ్యవసాయ శాఖ అధికారి గురువారం నుంచి ఈ నెల 9 వరకు సెలవులో ఉన్నట్లు ఆయన తెలిపారు. బుధవారం ఆయన నర్వలో స్థానిక విలేకరులతో మాట్లా డుతూ నేటి నుంచి ఈ నెల 9 వరకు హైదరాబాద్‌లోని వ్యవసాయ యూనివర్సిటీలో అగ్రోనోమిస్ట్ కార్యక్ర మంపై శిక్షణ ఉంటుందని తెలిపారు. రైతులకు వ్యవసాయ శాఖ సంబంధించిన పలు విషయాలు, సలహాలు, సూచ నలకు ఆయా గ్రామాలల్లోని ఏఈవోలను సంప్రదించా లని ఆయన సూచించారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

• మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



రామప్పను సత్కరిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం, ఉద్యోగ సంఘం నాయకులు

ఊట్కూర్ : ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరి షత్ కార్యాలయంలో సబార్డినేటర్‌గా విధులు నిర్వర్తించి పదవీవిమరణ పొందిన రామప్ప సన్మాన సభకు ఎమ్మెల్యే చిట్టెం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధుల పట్ల అంకిత భావంతో పనిచేసిన ఉద్యో గుల సేవలు ఎల్ల వేళలా గుర్తుండి పోతాయనిన్నారు. రాష్ట్రంలో ఉద్యో గుల ఫ్రెండ్లీ ప్రభుత్వం కొనసాగు తుందని పేర్కొన్నారు. పదవీ విర మణ పొందిన రామప్ప శేష జీవితం, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో ఆనందోత్సవాలతో గడ పాలని ఆకాంక్షించారు. కార్యక్రమా నికి ఎంపీడీవో రవికుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జడ్పీ టీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ విజయసింహారెడ్డి, ఎంఈవో వెంకటయ్య, మాజీ ఎంపీపీ, జడ్పీ టీసీ సభ్యులు వెంకట్రామారెడ్డి, అర వింద్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు గోవిందప్ప, విజయభా స్కర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు జమీర్, పీఆర్‌టీయూ మండల అధ్య క్షుడు లక్ష్మారెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, సూ పరింటెండెంట్ విజయలక్ష్మి, జయ ప్రకాష్,అవినాష్‌లు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

ఊట్కూర్ మండలంలోని పులి మామిడి గ్రామానికి చెందిన టీఆర్ ఎస్ సీనియర్‌నాయకుడు, సమీప బంధువైన మోహన్‌రెడ్డిని బుధ వారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పరామర్శించారు. వివిధ ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవా లను పురస్కరించుకుని గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ఇటీవల అస్వస్థకు గురైన మోహన్‌రెడ్డి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. ఎమ్మెల్యే వెంబడి జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరవింద్‌కుమార్, వైస్ ఎంపీపీ విజ యసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ దర్మ న్‌రెడ్డి పాల్గొన్నారు.

జడ్చర్ల

ntnews.com ntmbnr.com

పీఆర్‌టీయూ క్యాలండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శీనయ్య

రాజాపూర్: పీఆర్‌టీయూ, విశ్వబ్రాహ్మణ సంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను మంత్రి డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సోమిరెడ్డి, ఎంఈవో శ్రీనాథ్‌శర్మ, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గోపికాంత్, తదితర ఉపాధ్యయులు, గణేష్, సతీష్, రామనాథం పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పీఆర్‌టీయూ 2018 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఎంపీపీ శీనయ్య, ఎంపీడీవో సాయిలక్ష్మి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందకు అనేక చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రియాజొద్దీన్, సత్యం, విజయ్, సదాశివుడు, గులాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

రాజాపూర్: విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఇష్టపడి చదవాలని డీఐఈవో శంకర్ అన్నారు. బుధవారం బాలానగర్ ప్రభుత్వ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, కళాశాలలో విద్యాప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు జయప్రకాశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోడ్గల్‌కు బస్సు సౌకర్యం కల్పించండి

జడ్చర్ల రూరల్ : మండలంలోని కోడ్గల్ గ్రామానికి ఆర్టీసీ బస్సులను నడపాలని కోరుతూ గ్రామ ప్రజలు బుధవారం జిల్లా కేంద్రంలోని బస్సు డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వివిధ పనుల మీద జడ్చర్లకు రావాలంటే బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కోడ్గల్ గ్రామానికి బస్సును ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదల చేయండి

జడ్చర్ల రూరల్ : ఎస్సీ వర్గీకరణ కోసం ఉపవాస దీక్షలు ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడి అరెస్టును నిరసిస్తూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్రంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని వారు కోరారు. అధికారంలోకి వచ్చాక వందరోజుల్లో మాదిగ రిజర్వేషన్ బిల్లు పెడతామని చెప్పిన బీజేపి మాటతప్పిందని విమర్శించారు. ఈ నెల 5వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలోని బీజేపి కార్యాలయాలను ముట్టడి చేయాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్య, నాయకులు వినోద్, భీంరాజ్, యాదయ్య, ప్రశాంత్‌గౌడ్, వెంకటేశ్, రాజలింగం, భీంరాజ్, శ్రీశైలం, రామస్వామి, ప్రభు, మహేష్, సాయిరాం, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

జడ్చర్ల రూరల్ : ఇటీవల తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఉపాధ్యాయుడు అమరేంద్ర సాగర్‌ను పట్టణంలోని పద్మావతి కాలనీ యువకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడైన అమరేంద్రకు రాష్ట్ర స్థాయిలో పదవి రావడం సంతోషం వ్యక్తం చేశారు. యువతకు అవకాశం అవకాశం వస్తే ఎదైనా సాధిస్తారని చిన్న వయస్సులోనే పెద్ద పదవులు అలంకరించిన అమర్ పదవులకు వన్నె తేవాలని వారు కోరారు. కాగా తిమ్మాజిపేట మండలం బండ మీది తండాలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ పేదలకు మెరుగైన విద్యను అందిస్తున్న తమ మిత్రునికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో పదవి రావడం ఆయన కష్టానికి తగిన ఫలితం దక్కిందని అన్నారు. కార్యక్రమంలో పద్మావతి కాలనీ యువకులు సంపత్ యాదవ్, ప్రసాద్, గోపి, గణేష్, సాయికుమార్, అనుదీప్, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి..

సావిత్రీ భాయి పూలే

- మహిళల చదువు కోసం ఆ రోజుల్లోనే ఎంతో కష్టపడింది
- దేశంలోనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీ భాయి



జడ్చర్లలో..

జడ్చర్ల రూరల్ : దేశంలోనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రీ భాయి పూలే మహిళలందరికీ ఆదర్శమని బాదేపల్లి మాజీ సర్పంచ్ రేణుక అన్నారు. బుధవారం సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి మహిళలు సంబరాలను చేసుకున్నారు. ఆ కాలంలోనే చదువుకుని ఉద్యోగం చేసి పదిమందికి చదువులు నేర్పించిన గొప్ప ఆదర్శవంతమైన వ్యక్తి సావిత్రీ భాయి పూలే అని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు లత, నిత్యానందం, అశోక్ యాదవ్, బాలవర్ధన్ గౌడ్, యాదయ్య, బాలకృష్ణ, నందగౌడ్, నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో..

మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో దేశంలోని మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీ భాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆమె చిత్ర పటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కావేరమ్మపేటలో ..

కావేరమ్మపేటలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సావిత్రీ భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూత్‌క్లబ్ నాయకులు శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..


మహిళల అభ్యుదయ విలువల కోసం నిరంతర శ్రమించిన భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీ భాయి పూలే జయంతిని బుధవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని తిర్మలాపూర్, రంగారెడ్డిగూడ, ఈద్గాన్‌పల్లి, తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల, యువజన సంఘాల నాయకులు సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, బచ్చిరెడ్డి, సత్యయ్య, కీషన్‌జీ, అల్తాఫ్, దేవేందర్, యాదగిరి, నర్సింహా, కృష్ణ, రియాజ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

సావిత్రీ భాయి పూలే జయంతిని బుధవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. లింగంపల్లి, మరికల్ ఉన్నత పాఠశాలలతో పాటు పోమాల ప్రాథమిక పాఠశాలలో కూడా పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్‌నాయక్, ఎట్టప్ప, హీరాలాల్, అశోక్‌జీ, భగవంత్‌రాజ్, హారిక, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.



కావేరమ్మపేటలో సావిత్రిభాయ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న యువకులు



నవాబ్‌పేటలో..

విద్యార్థుల మానవహారం

నవాబ్‌పేట: మండలంలోని విలీన గ్రామాలైన మరికల్, మల్కాపూర్, కల్మన్‌కాల్వ, కొత్తపల్లి గ్రామాలను పూర్వ మండలం కుల్కచర్లలో కలపాలని కోరుతూ బుధవారం మరికల్ గ్రామంలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నవాబ్‌పేట వద్దు, కుల్కచర్ల ముద్దు అంటూ నినాదాలు చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ విలీన గ్రామాలను వెంటనే కుల్కచర్ల మండలంలో కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాండురంగయ్య, రాంమోహన్ శర్మ, దామోదర్‌రెడ్డి, క్రిష్ణాచారి, సత్యయ్య, నర్సిములు, సంతు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, నాయకులు

మత్స్యకారుల మహాగర్జన పోస్టర్ ఆవిష్కరణ



మహాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మత్స్యకార నాయకులు

జడ్చర్ల రూరల్ : మత్స్యకారుల సంక్షేమ, సామాజిక అభివృద్ధి కోసం చేపట్టిన మత్స్యకారుల మహాగర్జన పోస్టర్‌ను బుధవారం ఆ సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి తెలుగు సతయ్య మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5వ తేదీ శంషాబాద్‌లో చేపట్టిన మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం నాయకులు పిట్టల మురళి, ఇంజినీరు నర్సిములు, శంకర్, రవిందర్, శివకుమార్, ఆంజనేయులు, యాదయ్య పాల్గొన్నారు.

పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలంటూ ధర్నా

జడ్చర్ల,నమస్తే తెలంగాణ: జడ్చర్ల పత్తి మార్కెట్ ఎదుట రైతులు ధర్నా చేశారు. పండించిన పంట కు గిట్టుబాటు ధరలు కల్పించడంలో వ్యాపారులు కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. స్పందించిన మార్కెట్ డీడీఎం భాస్కరయ్యతో పాటు మార్కెట్ చైర్‌పర్సన్ మన్యం శోభ, వైస్ చైర్మన్ శ్రీశైలం యాద వ్ ఆందోళనకారులతో చర్చలు జరిపారు. గురువారం రీ టెండర్ చేయాలని అధికారులు నిర్ణయించారు. పత్తిలో తేమ శాతం ఆధారంగానే ధరలు నిర్ణయించడం జరిగిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. రైతు సంఘం నాయకులతో అధికారులు చర్చలు జరిపారు. కార్యక్రమంలో రైతు సం ఘం నాయకులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న మార్కెట్ అధికారులు

ఆధార్‌తో.. అక్రమాలకు చెక్

- ఎరువులు కొనాలంటే ఆధార్ తప్పనిసరి
- విక్రయదారులకు బయోమెట్రిక్ మిషన్ల అందజేత
- రాయితీ నేరుగా రైతుల ఖాతాల్లోకే..


బయోమెట్రిక్ ద్వారా రైతు వేలిముద్రను తీసుకుంటున్న దృశ్యం


దుకాణంలో ఉన్న ఎరువులు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: ప్రభుత్వం రైతులకు అందించే ఎరువుల్లో డీలర్ల అక్రమాలను నివారించేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వార విక్రయ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ నేరుగా రైతు ఖాతాలో జమవుతుంది. మండలంలోని ఉన్న వివిధ ఫర్టిలైజర్స్ దుకాణాదారులకు గత నెలలో వ్యవసాయాధికారులు బయోమెట్రిక్ విధానంపై అవగాహన కల్పించారు. గతంలో దుకాణాదారులు ఎరువుల కొరత సృష్టించి రైతులకు అందిఁచకుండ నల్లబజారుకు తరలించి విక్రయాలు జరిపేవారు. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా ఎరువులను విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. ప్రస్తుతం వ్యవసాయం చేసే రైతులు ఎరువులు కొనాలంటే పాస్ పుస్తకం, ఆధార్‌కార్డుతో పాటు సంబంధిత రైతు తన వేలిముద్రను బయోమెట్రిక్ యంత్రంలో నమోదు చేసిన అనంతరం ఎరువులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. నియోజకవర్గంలోని దేవరకద్ర, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, చిన్నచింతకుంట, కొత్తకోట, మదనాపూర్ మండలాల్లో ప్రస్తుతం దాదాపు 82590 మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. దాదాపు 77,450 హెక్టార్ల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. నియోజకవర్గంలో ఉన్న 57 ఫర్టిలైజర్ దుకాణాల్లో బయోమెట్రిక్ యంత్రాల ద్వారా రైతులకు ఎరువులను అందజేస్తున్నారు. దుకాణాల్లో ఎరువులను కొనుగోలు చేసిన అనంతరం రైతుల యొక్క వ్యక్తి గత ఖాతాలో ప్రభుత్వం అందించే రాయితీ చేరుతుంది.

ఎరువులకు ఇబ్బందులు లేదు



ప్రభుత్వం నూతన పద్ధతి ద్వారా అమలు చేయడంతో దుకాణాల్లో ఎరువుల కొరత లేదు. దీంతో రైతులకు కావాల్సిన ఎరువులను తీసుకుని వెళ్లేందుకు వీలుంది. గతంలో ఎరువుల కోసం నానా అవస్థలు పడేవారం. ప్రస్తుతం రైతులకు ఎరువుల కొరత లేకపోవడంతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ కూడా నేరుగా రైతు ఖాతాలో జమవుతుండటం మంచి పద్ధతి.

- వెంకటయ్య, రైతు

సిగ్నల్ అందక ఇబ్బందులు



రాష్ట్ర ప్రభుత్వం జనవరి నుంచి రైతులకు బయోమెట్రిక్ ద్వారా ఎరువులను అందించే సమయంలో సిగ్నల్ సరిగా కలువక కొంత వరకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రస్తుతం ఒక్కొక రైతుల వివరాలు సేకరించి నమోదు చేసుకునే వరకు దాదాపు 20 నిమిషాల సమయం పడుతుంది. బయోమెట్రిక్ ఆలస్యం అవుతుండటంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

-ఆలంపల్లి జగదీశ్, ఫర్టిలైజర్ దుకాణ యజమాని

రైతులకు ఎంతో మేలు



ఫర్టిలైజర్ దుకాణాలలో ఎరువులు బయోమెట్రిక్ ద్వారా సరఫరా చేస్తుండటంతో ప్రతి దుకాణానికి బయోమెట్రిక్ యంత్రాన్ని అందించడం జరిగింది. రైతు ఆధార్ ద్వారా ఎరువులను కొనుగోలు చేస్తే ప్రభుత్వ ం నుంచి వచ్చే రాయితీ నేరుగా రైతు వ్యక్తి గత బ్యాంక్ ఖాతాలో జమఅవుతుంది. ఫర్టిలైజర్ దుకాణదారులు ప్రతి ఒక్కరూ సిగ్నల్ సమస్యలు లేని నెట్‌ను ఉపయోగిస్తే సమస్యలు తలెత్తకుండా ఉంటాయి.

-కిరణ్‌కుమార్, వ్యవసాయ అధికారి, దేవరకద్ర

పకడ్బందీగా రికార్డులు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన రెండవ విడత కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మొదటి విడతలో చేపట్టిన కార్యక్రమంలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎంత వరకు పరిష్కరించారు. తదితర వివరాలు రెండవ విడత గ్రామ సభలో రైతులకు వివరిస్తూ అధికారులు పరిష్కరించిన సమస్యలను ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయ గోడలపై రాస్తున్నారు. బుధవారం మండలంలోని డోకూర్ గ్రామా పంచాయతీ కార్యాలయం వద్ద ఉప తహసీల్దార్ ఎండీ సిరాజుద్దీన్ గ్రామ సభలో రైతులకు భూ రికార్డుల ప్రక్షాళనకు సంభందించిన పూర్తి వివరాలు అవగాహన కల్పించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించుకునేందుకు వీలుంటుంద్నరు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉప తహసీల్దార్

ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం

భూత్పూర్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు, కేజీబీవీ పాఠశాలకు ఉచితంగా జియో ఇంటర్నెట్ రూటర్‌ను పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి హన్మంతు తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలకు సంబందించిన వివరాలను జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలనే ఉద్ధేశంతో ప్రభుత్వం ఉచితంగా జీయో రూటర్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలోని ఎనిమిది జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలకు, ఒక కేజీబీవీకి మంజూరైందన్నారు. వీటిని అందుకున్న పాఠశాలల సమాచారాన్ని వెంటనే అందజేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల పాఠశాలలకు నెట్ సౌకర్యం లేదని, జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వాడం ఆలస్యమవుతుందనే సమాధానం రాకుడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు ఇక్రాం, ఠాగూర్, నాగేందర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈవో హన్మంతు

నేడు కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

అడ్డాకుల: ఈ నెల 4వ తేదీ నుంచి మండల పరిషత్ కార్యాలయంలో ఎస్టీలకు ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందని ఎంపీడీవో నర్సింగరావ్, ఈవోఆర్డీ ప్రభాకర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న కాటవరం, తండా, తిమ్మాయిపల్లి, తిమ్మాయిపల్లి తండాకు చెందిన నిరుద్యోగులు కులం, ఆధాయం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యా సర్టిఫికేట్లను తీసుకుని 11గంటలకు హాజరు కావాలని వారు కోరారు.

ఎస్‌ఎండీసీ సభ్యులకు శిక్షణ

అడ్డాకుల: అడ్డాకుల, మూసాపేట మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య అభివృద్ధి కమిటీలకు బుధవారం మండల రీసోర్స్ సెంటర్‌లో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడ్డాకుల, మూసాపేట మండలాలకు చెందిన ఎంఈవో నాగయ్య, రాజేశ్వర్ రెడ్డిలు కమిటీలకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వటం జరిగింది. కమిటీ బాధ్యతలు, లక్ష్యాలు, నిర్మాణం, నిధులు, విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు రాణీ, మాలినిదేవి, శ్రీనివాస్,ఫయాజుద్దీన్‌లతో పాటు ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

అడ్డాకుల: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో నర్సింగరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు పోషకాహారం ఏవిధంగా అందిస్తున్నారు. పిల్లలు ఎంతమంది వస్తున్నారని టీచర్లను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు బండలపై కూర్చోవటం చూసిన ఎంపీడీవో జంఖానాలు ఎక్కడున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సెంటర్ చుట్టు ప్రక్కల ఎలాంటి గడ్డి, చెత్త ఉండకుండా చూడాలని సూచిఁచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘు, పంచాయతీ కార్యదర్శి జయవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి


భూత్పూర్: సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: సమాజంలోని ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌గౌడు సూచించారు. బుధవారం మండలంలోని పేరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్ధేశించి మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంస్కర్తగా, రచయిత్రిగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

సావిత్రిబాయిపూలేను చదువులతల్లిగా గుర్తించాలని స్వేరోస్ మండల అధ్యక్షుడు విజయకుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట సావిత్రీబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి 187వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాన్ని చేసుకుని ఎంతో పట్టుదలతో చదివి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపును తెచ్చుకొందన్నారు. ఈ కార్యక్రమంలో బోరింగ్‌నర్సింహు, స్వామి, చెన్నయ్య, శ్రీను, రవికుమార్, మున్నయ్య, మండి అంజి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకులలో..


అడ్డాకుల:ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

దేశంలోని మహిళల్లో చైతన్యం రావాలని, సమాజానికి మహిళలు దశా, దిశ నిర్ణయించే స్థాయికి ఎదగాలని అడ్డాకుల ఎంపీడీవో నర్సింగరావ్ అన్నారు. సావిత్రి బాయి పూలే 187వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిదులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అడ్డాకుల, మూసాపేట మండలాలకు చెందిన 23మంది ప్రభుత్వ పాఠశాలల మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బగ్గి కమలమ్మ, తహశీల్దార్ కల్యాణి. ఎంఈవో లు నాగయ్య, రాజేశ్వర్ రెడ్డి, రాములు, శ్యామ్, లక్ష్మణ్ గౌడ్, ఉప సర్పంచ్ భీమన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంటలో..

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల్లో బుధవారం సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంపీపీ క్రాంతిఆంజనేయులు, ఇన్‌చార్జి ఎంపీడీవో రాఘవలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భర్త మహాత్మా జ్యోతిరావ్‌పూలేతో కలిసి స్త్రీలకు విద్యను అందించిన చదువుల తల్లి అని కొనియాడారు. స్త్రీలు పురుషులతో అన్నివిధాల సమానమే బానిసలు కాదని అన్నారు. అనంతరం విద్యార్థినులకు పుస్తకాలతోపాటు వివిధ పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను గుర్తించండి

అడ్డాకుల: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ ఉన్నటువంటి వివిధ కార్యాలయాల స్థలాలను గుర్తించాలని ఎంపీడీవో నర్సింగరావు పంచాయతీ కార్యదర్శి జయవర్ధన్ రెడ్డిని ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్నటువంటి స్థలాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారని, వాటిని గుర్తించి హద్దురాళ్లను పాతాలని సూచించారు. గ్రామ పంచాయతీ, గ్రంథాలయం, పీర్ల చావిడి చుట్టూ ఉన్నటువంటి ప్రభుత్వ స్థలానికి గ్రామ పంచాయతీ, ఈజీఎస్ నిధుల ద్వారా ప్రహారి గోడను నిర్మించాలని ఆదేశించారు. గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం చుట్టూ గడ్డి, ముళ్లకంపలు పెరిగాయని, వాటిని తొలగించి శుభ్రంగా ఉంచాలని, ఈ పనులన్నింటినీ జనవరి 26వ తేదీ వరకు పూర్తిచేయాలని కార్యదర్శిని ఆదేశించారు.


గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం ఆవరణను పరిశీలిస్తున్న ఎంపీడీవో

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కమిషనర్

నారాయణపేట టౌన్: పట్టణంలోని 16వ వార్డులో రూ.2లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అమీరుద్దీన్, మున్సిపల్ ఇంజినీర్ మహేష్, బీజేపీ నాయకులు గోపాల్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నారాయణపేట, నమస్తేతెలంగాణ: పేట సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె సత్యభాస్కర్‌రెడ్డిని కళాశాల అధ్యాపక బృందం శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పీయూ పీడీ కె. బాలరాజు, పీడీ డి.డేవిడ్‌లు ప్రిన్సిపాల్‌ను డా.కె సత్యభాస్కర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొంది.

మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంపీపీ



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

మరికల్: మరికల్లోని కేజీబీవీలో బుధవారం ఎంపీపీ శశికళ, సర్పంచ్ లక్ష్మి, ఎంఈవో మధుసూదన్‌రెడ్డి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. అలాగే గ్రామ పంచాయతీ పరిధిలోని 11వ వార్డులో ఎంపీపీ శశికళ, స్థానిక సర్పంచ్ లక్ష్మిరామస్వామి రూ.4.50 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వీరన్న, సౌభాగ్యలక్ష్మి, పేట మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, డైరెక్టర్ తిరుపతయ్య, ఉపసర్పంచ్ రవికుమార్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కోయిలకొండ: మండల కేంద్రంలో రూ. 5కోట్లతో నిర్మిస్తున్న సివిల్ దవాఖాన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఈఈ రాజేశ్వర్‌రావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో దవాఖాన పనులను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణంలో ప్రభుత్వం సూచించిన అదేశాలు పాటించాలని తెలిపారు. పనులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అధికారుల వెంట డీఈ రాంచందర్, ఏఈ శేఖర్ తో పాటు గుత్తేదారు ఉన్నారు.

మరుగుదొడ్లపై అవగాహన

మద్దూరు: మండలంలోని రెనివట్లలో బుధవారం 'మా ఊరి సైనికులు' సంస్థ ఆధ్వర్యంలో యువకులు, విద్యార్థులు స్వచ్ఛభారత్ చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో కార్యక్రమంపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో రోడ్లను ఊడ్చారు. ప్రతి ఒక్క కుటుంబం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని గ్రామస్తులకు యువకులు సూచించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కమ్మరి శంకర్, మోహన్‌గౌడ్, రవికుమార్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని పదవి నుంచి తప్పించాలి

ధన్వాడ: రాజ్యాంగాన్ని మార్చడానికి వచ్చామన్న కేంద్రమంత్రి అనంత్‌కుమార్‌ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని మాల మహనాడు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బొదిగేలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ధన్వాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అదేవిధంగా మహారాష్ట్రలోని కొరేగావ్ బీమాలోను దళితులపై దాడి చేయడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ చూసిన దళితులకు రక్షణ లేకుండా పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గోటూర్ రాజ్‌కూమార్, రామాంజనేయులు, రాజు, రాములు పాల్గొన్నారు.

సావిత్రీ భాయి పూలే సేవలు..

చిరస్మరణీయం



కోయిలకొండలో..



ధన్వాడలో..

కోయిలకొండ: మండలంలోని మనికొండ, సురారం, పార్‌పల్లి, కొత్లాబాద్, కోయిలకొండ ఉన్నత పాఠశాలల్లో సావిత్రీ భాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయులురాలిగా ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకుసావిత్రీ భాయి గురించి వ్యాస రచన, ఉపన్యాస పోటీలను పెట్టి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహిమాన్, నిర్మలాదేవి, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్‌లో..

చిన్నజట్రం గ్రామంలో బుధవారం సావిత్రీ భాయి పూలే జయంతిని అంబేద్కర్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్షుడు రాజు, చక్రవర్తి, చంటి, రమేష్, శివ, గణేష్, నర్సింహా, పంచాయతీ కార్యదర్శి బిందు రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ కస్తూర్బా గురుకుల పాఠశాలలో బుధవారం సావిత్రీ భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఆర్‌ఎస్ మండల యువజన విభాగం మాజీ అధ్యక్షుడు చంద్రయ్య సారథ్యంలో సావిత్రీ భాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. గోటూర్ గ్రామంలో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. గోటూర్‌లో జరిగిన కార్యక్రమంలో మాల మహనాడు యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బొదిగేలి శ్రీనివాసులు, గోటూర్ రాజ్‌కుమార్, రాంకిషన్‌గౌడ్, టీఆర్‌ఎస్ నాయకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

■ సావిత్రీభాయి పూలే జయంతి వేడుకల్లో వక్తలు

దామరగిద్దలో..

సావిత్రీ భాయి పూలే జయంతిని పురస్కరించుకుని మండలంలోని గడిమున్కన్‌పల్లి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ మాస్ రాష్ట్ర కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని, ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎం మల్లికార్జున్, రఘుపాల్, మధు, వెంకట్రాములు నాగేందర్, ఉసేనప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.



చిన్నజట్రంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

నారాయణపేట టౌన్: పట్టణంలో బుధవారం అయ్యప్పస్వామి మహాపూజ కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. అయ్యప్పస్వాములు మహాపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. బారంబావి శివాలయం నుంచి కళశ ఊరేగింపును భక్తిభజనలతో, డప్పువాయిద్యాలతో, పురవీధుల గుండా నిర్వహించారు. సుభాష్‌రోడ్, సింగార్‌బేస్, సివిల్‌లైన్, పాతబస్టాండ్, మహాంకాళీవీధి, దూల్‌పేట్, సరాఫ్‌బజార్ మీదుగా స్థానిక బసవేశ్వరస్వామి దేవాలయం వరకు అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తితో శోభాయాత్రను చేపట్టారు. తర్వాత భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. మహాపూజ శోభాయాత్రను దృష్టిలో ఉంచుకొని సీఐ ఎర్రంశెట్టి రామక్రిష్ణ, ఎస్‌ఐ మధుసూదన్‌గౌడ్‌లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ట్రాఫిక్ చర్యలను చేపట్టారు.

కోయిలకొండ: మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, మండల వైస్ చైర్మన్ శారద, ఎంపీటీసీ యాదవ్‌కుమార్, పాల్గొన్నారు.



పూజ కార్యక్రమంలో భాగంగా ఊరేగింపు నిర్వహిస్తున్న స్వాములు

దుకాణాలను మూయించిన మున్సిపల్ కమిషనర్

నారాయణపేట టౌన్: పట్టణంలోని యాద్గీర్‌రోడ్ మార్గంలో గల ఓ దుకాణ సముదాయం సెల్లార్‌లో కొనసాగుతున్న బేకరీ ఐటమ్స్ తయారీ నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ సురేష్ అసహనం వ్యక్తం చేశారు. బేకరీ ఐటమ్స్ తయారీ తర్వాత వెలువడిన చెత్తాచెదారం వల్ల యాద్గీర్‌రోడ్ మార్గంలో గల డ్రైనేజీ అపరిశుభ్రంగా మారింది. దీంతో పాటు సెల్లార్‌లో ఉన్న దుకాణ సముదాయం నుంచి వెలువడిన మురుగునీటికి డ్రైనేజీ కనెక్షన్ లేకపోవడంతో మూడు దుకాణాలను బుధవారం మూయించి వేశారు. సురేష్ బేకరీ ఐటమ్స్ యాజమానులకు జరిమానా విధించి హెచ్చరికలు జారీచేశారు.

వందశాతం స్వచ్ఛత గ్రామాలే లక్ష్యం

కోయిలకొండ: మండలంలోని ప్రతి గ్రామపంచాయతీని వందశాతం స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో నవాజ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తిర్మాలంపల్లి గ్రామంలో సర్పంచ్ వినోదమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి, ఇంకుడు గుంత నిర్మించుకొవాలని అందరూ కృషి చేయాలని కోరారు.



మార్కెట్‌కు కందులు తెచ్చిన రైతులు

ముమ్మరంగా కందుల కొనుగోళ్లు

దామరగిద్ద: మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు హాకా అధ్వర్యంలో కందుల కొనుగోళ్లు ప్రారంభించినందుకు మండలంలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 5250 ఉండగా 200 రూపాయల బోనస్ ధర కల్పించి మొత్తం క్వింటాలుకు రూ.5450 ఇస్తున్నామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు హన్మిరెడ్డి తెలిపారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.

పశువులకు గాలి కుంటు నిరోధక టీకాలు

మరికల్ : మండలంలోని కన్మనూర్ గ్రామంలో బుధవారం పశువైద్యశాల సిబ్బంది పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామంలో 1234 నల్ల జాతి పశువులకు, 1628 తెల్లజాతి పశువులకు టీకాలు వేశామని తెలిపారు.

పాఠశాలకు ప్రహరీ మంజూరు చేయండి

మద్దూరు: మండలంలోని భూనీడు ఉన్నత పాఠశాలకు ప్రహరీ మంజూరు చేయాలని గ్రామస్తులు గోపాల్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, పి. రాములు కోరారు. ప్రహరీ లేకపోవడంతో రాత్రి వేళల్లో మద్యం తాగుతున్నారని, అ సాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాలకు ప్రహరీని మంజూరు చేయాలని వారు కోరారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కోయిలకొండ: మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు గురువారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి పర్యటిస్తారని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవి, ప్రధానకార్యదర్శి కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు హాజరు కావాలని కోరారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం

అభివృద్ధే ప్రభుత్వధ్యేయం

- ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి

ఊట్కూర్ : పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్‌ఎస్ ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలమంతా కలిసి పనిచేస్తున్నామని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఊట్కూర్, పులిమామిడి గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే చిట్టెం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు అభివృద్ధి నిరోధకులని, వారి మా టలు పట్టించుకోకుండా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పులిమామిడిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ. 15 లక్షలతో గ్రామ పంచాయతీ భవన ని ర్మాణం, ఊట్కూర్ పీహెచ్‌ఎస్ ప్రాంగణంలో రూ. 10 లక్షలతో శస్త్ర చికిత్స గదుల నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి భూమి పూజలు చేసి ప్రారంభించారు. సంగంబండ రిజర్వాయర్ నుంచి ఊట్కూర్ పెద్ద చెరువుతో పాటు అన్ని గ్రామాలకు సాగురందించి తీరుతామన్నారు. నియోజకవర్గంలో గతేడాది రూ.7 కోట్లు వెచ్చించి సీసీ రోడ్లు నిర్మించామని, ఈ ఏడాది మరో 3 కో ట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. కరెంటును పారదర్శంగా వాడుకోవాలన్నారు. రైతులు వ్యవసాయ బోరు మోటార్లకు అమర్చిన ఆటో స్టాటర్లను తొలగించి వాటి స్థానంలో మీటర్లను అమర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ విజయసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అరవింద్‌కుమార్, మాజీ ఎంపీపీ వెంకట్రామారెడ్డి, ఎంపీడీవో రవికుమార్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఊట్కూర్, మక్తల్ టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, దర్శన్‌రెడ్డి, జమీర్, మాజీ సర్పంచ్ సూరయ్యాగౌడ్, ఎంపీటీసీ సభ్యులు గోవిందప్ప, కృష్ణయ్యగౌడ్, పులిమామిడి సర్పంచ్ జ్యోతి ,ఉప సర్పంచ్ గోపాల్, అంజి, తిరుమల్‌దాస్, మోనప్ప, గంగాధర్, పీహెచ్‌సీ వైద్యుడు నరేష్‌చంద్ర, పీఆర్‌ఏఈ జగత్‌చంద్ర పాల్గొన్నారు.

తెలుగు ఔన్నత్యానికి ..

మార్గం సుగమం

- జీవిత సంఘర్షణలోంచే రచనలు రావాలి
- పుస్తకానికి విలువను ఇచ్చేవారే పండితులుగా రాణిస్తారు
- సృజన రంజని పత్రికా ప్రధాన సంపాదకులు మృత్యుంజయుడు

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన తెలుగు, వెలుగుల కోసం తీసుకుంటున్న చర్యలు ఎన్నో రాష్ర్టాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అమెరికా సృజన రంజని ప్రధాన పత్రికా సంపాదకులు, సాహితీ వేత్త తాటిపాముల మృత్యుంజయుడు అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని వాసవీ డిగ్రీ కళాశాలలోనూ, పిల్లలమర్రి రోడ్డులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక తెలుగు సాహిత్య సదస్సులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచంలోనే తెలుగు భాష అత్యంత మధురమైనదని, మన భాషలోనే మన సంస్కృతీ, సాంప్రదాయాలు ముడివడి ఉన్నాయన్నారు. ప్రస్తుతం తెలుగు భాషకు ముప్పు వాటిల్లుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు తెలుగు భాషకు మరిన్ని వెలుగులను తెచ్చేవిగా ఉన్నాయన్నారు. 1 నుంచి 12వ తరగతి వరకు తెలుగు భాషను తప్పనిసరిగా విద్యార్థులు అభ్యసించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలు మన రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ దేశాలలో మార్మోగేలా జరగాయని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరించిన తీరు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రిని అన్న హోదాను మరిచి తన చిన్ననాటి గురువుకు పాదాభివందనాలు చేసి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విధానం మన తెలుగు భాష, మన సంస్కృతీ, సాంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తెలుగు భాషను గౌరవిస్తూ, మన సంప్రదాయాలను కాపాడే పుస్తకాలను నిరంతరం చదువుతూ మన భావి తరాలకు అందించాలని సూచించారు. ప్రముఖ కవి, సాహితీవేత్త పొద్దుటూరి ఎల్లారెడ్డి మాట్లాడుతూ మన అమ్మ భాషకు ముప్పు వాటిల్లుతున్న తరుణంలో తెలుగు వారమందరం మన భాషను పరిరక్షించుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనసు నిండుగా మన తెలుగు భాష పట్ల అభిమానాన్ని పెంచుకొని అందుకు అనుగుణంగా భాషపై పట్టు సాధించాలన్నారు. మన సంప్రదాయం, సంస్కృతిలోనే మన భాష గొప్పతనం దాగుందన్నారు. ఈ సందర్భంగా ఆయన పద్యాలను, గేయాలను అభినయిస్తూ చేసిన ప్రసంగం విద్యార్థులను, సాహితీ వేత్తలను, అధ్యాపకులను అమితంగా ఆకట్టుకుంది. ప్రముఖ జిల్లా యువకవి డాక్టర్ భీంపల్లి శ్రీ కాంత్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేస్ఫూర్తితో విద్యార్థినులు అటు సామాజిక, ఇటు సాహిత్య రంగంలో రాణించాలని సూచించారు. చిన్నంపల్లి బాల్‌రెడ్డి, డాక్టర్ సురేఖారెడ్డి, డాక్టర్ నలవోలు నర్సింహారెడ్డి తదితరులు తెలుగు భాష ప్రాధాన్యతపై ప్రసంగించారు. వాసవీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసయ్య అధ్యక్షత వహించగా ప్రిన్సిపాల్ కొండస్వామి, అకాడమిక్ డైరెక్టర్ రజినికాంత్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆలపించిన మధురమైన తెలుగుభాష ప్రాధాన్యత గీతాలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించగా అధ్యాపకులు రవూరి వనజ,హేమలత,లక్ష్మీదేవిపాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాహితీ వేత్త మృత్యుంజయుడు



మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

పేటను మరింత అభివృద్ధి చేయండి

- అభివృద్ధి పనులపై మంత్రులతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నమస్తేతెలంగాణ : నారాయణపేట నియోజకవర్గంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకుతోడు పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి బుధవారం రాజధానిలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఒకేరోజు ఇద్దరు మంత్రులు, నాలుగు శాఖల అధికారుల ను కలిసి పెండింగ్‌లో ఉన్న పలు పనులపై చర్చించారు. అదేవిధంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ అండ్ బీ అధికారులతో సచివాలయ ంలో జరిగిన సమీక్ష సమావేశంలో పా ల్గొన్నారు. ఆయన వెంబడి టీఆర్‌ఎస్ నాయకుడుగందెచంద్రకాంత్ ఉన్నారు.

* నారాయణపేట ప్రధాన రోడ్డు వెడల్పులో ఇళ్లు కోల్పోయే బాధితులకు నష్టపరిహారం చెల్లించి, పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా మంత్రి కే.తారకరామారావును ఎమ్మెల్యే కలిశారు. బాధితులకు చెల్లించాల్సిన దాదాపు రూ.4 కోట్ల నష్టపరిహారం డబ్బులకు సంబంధించిన టోకెన్ డబ్బులను విడుదల చేయించాలని కోరారు. అక్కడి నుంచే మంత్రి కేటీఆర్ ద్వారా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శివశంకర్, పీఎస్‌ఎఫ్ రామకృష్ణలకు స్పష్టమైన ఆదేశాలను ఇప్పించారు.

* నారాయణపేట మున్సిపాల్టీలో పెండింగ్‌లో ఉన్న రూ.కోటి 72లక్షలకు సంబంధించిన ట్యాంకర్ బిల్లులను త్వరితగతిన చెల్లించే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరగా వెంటనే మంత్రివర్యులు కే.తారకరామారావు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు మాట్లాడారు.

* నారాయణపేట డివిజన్ ప్రజల, విద్యార్థుల చిరకాల వాంచ అయినటువంటి దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి స్మారక సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల ప్రభుత్వపరం చేసే అంశంపై జీవోలో జరుగుతున్న జాప్యంపై మంత్రివర్యులతో మాట్లాడారు. రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి రంజీవ్ ఆచార్యతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. జీవో విడుదలకు కృషి చేయాలని ఆదేశించారు.

* మరికల్ నుంచి మినాస్‌పూర్ రోడ్డు వరకు రూ.18.65 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు వెడల్పు పనులకు త్వరలోనే టెండర్లు పిలువాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును ఎమ్మెల్యే కోరారు. త్వరలో రోడ్డు వెడల్పు పనులకు టెండర్లు నిర్వహించే విధంగా చూడాలని ఈఎన్‌సీని మంత్రి ఆదేశించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు పనులను ఆయన దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఆర్‌అండ్ బీ అధికారులతో జరిగిన సమీక్షలో పాల్గొన్నారు.

నిజాయితీగా ఓట్లేసే పరిస్థితులు కల్పించాలి

- పీయూ వీసీ రాజారత్నం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా నీతి, నిజాయితీగా సమర్థవంతులైన అభ్యర్థులనే ఎన్నికలలో గెలిపించుకోవాలని పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ రాజారత్నం కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఓటర్ల ప్రవర్తన , వ్యూహాలు - సమస్యలు - సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన జాతీయస్థాయి వర్క్‌షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించి ప్రసంగించారు. నేటి సమాజంలో ఓటర్లు కులం, మతం, ప్రా ంతం, భాష, డబ్బు, తదితర ప్రలోభాలకులోనై తమ ఓట్లను వేస్తున్నారని ఇది సరైన విధానం కాదని సూచించారు. మన భవితవ్యాన్ని గుర్తించి సమర్థవంతులైన అభ్యర్థులకు నిజాయితీగా ఓట్లు వేసి గెలిపించుకోవాలని సూచించారు. ఈ విషయంపై ఎంవీఎస్ కళాశాలలో జాతీయ సదస్సును నిర్వహించడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ వెంకటేష్, జి.సుదర్శన్ మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమీషన్‌తో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్లు అంజద్‌ఖాన్, అఫ్రోజ్, అలాంఖాన్ మాట్లాడుతూ విద్యావేత్తలు, మేధావులు ఓట్లపై ఓటర్లకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సూచించారు.

ఓటు వజ్రాయుధం ..

ఓటు ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధం అని, మనకు ప్రయోజనకరంగా ఉండేలా మల్చుకోవాలని పీయూ రిజిస్ట్రార్ పాండురంగారెడ్డికోరారు. ఎంవీఎస్ కళాశాలలో నిర్వహించిన జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. అభ్యర్థులు చూపే ప్రలోభాలకు ఓటర్లు లొంగకుండాతమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ ఎం.డీ.గౌస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీపతినాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతీ, అధ్యాపకులు రవికుమార్, రాఘవేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేష్, గీతానాయక్, రామూర్తి, హరినాథ్, శివలీల, సత్యనారాయణగౌడ్, రవీందర్‌రావు, సుబ్బారావు, తిరుపతి, అరీఫా,అజీజ్, కళాశతి, సుకన్యతోపాటు ఆయా విశ్వ విద్యాలయాల ప్రొఫెసర్లు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీయూ రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి

Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

Bank Specialist Officers Exam Special

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order. A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191 (c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by (e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

గోదాంలో.. ఏం జరుగుతోంది?

- ఈ-పాస్‌తో అక్రమాలకు చెక్ పడిందా?
- గోదాంలో ఈ-పాస్ విధానం అమలు కావట్లే..
- లారీ లోడ్‌కు దాదాపు 250 కిలోల బరువు తక్కువ
- స్వయంగా జేసీ పరిశీలనలో అనేక నిజాలు వెలుగులోకి..
- శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు ఆధారాలతో నివేదికలు
- డీలర్లు చేసిన ఫిర్యాదుతో గోదాంలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన జేసీ
- కడుపు నింపే బియ్యంపై కోత కోస్తున్న గోదాంల నిర్వాహకులు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : గోదాంలో ఏం జరుగుతుంది. ఇదో హర్రర్ కథమాత్రం కాదు. ప్రతినెల రేషన్ షాపుల ద్వారా తీసుకునే రేషన్‌బియ్యం కథ. ఈ కథ ప్రతి డీలర్‌తో పాటు ప్రతి వినియోగదారుడు బలైపోతున్నారు. గోదాంలో జరుగుతున్న అక్రమాలను రెడ్‌హ్యాండెడ్‌గా వెలుగులోకి వచ్చిన రియల్ కథ ఇది. బస్తాలో 50కిలోల బియ్యం ఉంటాయి. ఈ విషయం అందరికీ తెలిసిందే. కాగా ఇక్కడ రేషన్‌షాపులకు పంపించే ప్రతి బస్తాలో 49కిలోల 500 గ్రాములు, 49కిలోలు బరువుతో 50 కిలోల బస్తాగా బయటకు బయలుదేరుతుంది. ఇదేమిటీ అరకిలో.. కిలో బస్తాలో తక్కువ చేస్తే అంత అక్రమాలు జరిగినట్లు అనుకుంటే పొరపాటు పడినట్లే అవుతుంది. ఇక్కడ బస్తా అంటే ఒక్క బస్తా రెండు బస్తాలు కాదు నెలకు వెలాది బస్తాల్లో బియ్యం సంచులు పేదలకు పంపిణీ చేసేందుకు రేషన్ షాపులకు వెళ్తాయి. వేలాది బస్తాల్లో ప్రతి నెల సక్రమంగా బియ్యం రేషన్ షాపుల్లో సమాన బరువుతో తీసుకునే క్రమంలో ఈ కథ వేలాల.. లక్షల్లో.. కాదు, కోట్లలో అవినీతి అక్రమాలకు నిలయంగా మారుతుందని జాయింట్ కలెక్టర్ కిల్లు శివకుమార్‌నాయుడు ప్రత్యేక పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వం మార్కెట్‌లో కిలో బియ్యం రూ.27లకు కొనుగోలు చేసి, రూ.1కే కిలో బియ్యం రేషన్‌కార్డుదారులకు అందిస్తుంది. ట్రాన్స్‌పోర్టు ఖర్చులకు సరిపోని ధరను బియ్యానికి కేటాయించి భారమైన ప్రజా శ్రేయస్సులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం బాధ్యతతో పనిచేస్తుంది. ఇక్కడి వరకు ప్రభుత్వ తన పని తాను చేసుకుంటూ ముందుకెళ్తున్నా అక్రమార్కులు మాత్రం తమ దందా ఏదో ఒక కోణంలో ముందుకు సాగిస్తున్నారు. రేషన్ షాపులో బియ్యం అవకతవకలు జరుగుతున్నాయని గుర్తించిన సర్కారు జిల్లాలో ఈ-పాస్ విధానాన్ని అమలు చేసి అర్హులైన వారందరికీ పారదర్శకంగా ప్రతినెల రేషన్ అందిస్తున్న విషయం విధితమే. రేషన్ షాపులకు సరఫరా చేసి జిల్లా కేంద్రంలోని గోదాంల్లో బియ్యం సరఫరా సక్రమంగా జరుగడం లేదని ఈ-పాస్ విధానం అమలు చేసినప్పటీ నుంచి గోదాంల నిర్వాహకులపై ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఈ-పాస్ విధానంతో బియ్యం సక్రమంగా గ్రాములు తేడా లేకుండా అందజేస్తున్నాం. తమకు మాత్రం 50కిలోల బస్తాకు బస్తా బరువు పోను అర కిలో, కిలో తేడా వస్తుందని, ఇలా ప్రతి బస్తాలో తక్కువ ఉంటే లబ్ధిదారులకు ఎలా సక్రమంగా అందించాలని డీలర్లు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం పరిగణలోకి తీసుకున్న జేసీ పూర్తిస్థాయిలో బియ్యం సరఫరా గోదాంల నుంచి సక్రమంగా జరుగుతుందా ? లేదా ? అనే కోణంలో పర్యావేక్షణ ప్రారంభించారు. ఈ తరుణంలో మూడు రోజులు గోదాంలపై నిఘా ఉంచి పలు విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. దీంతో గోదాంలో తక్కువ బరువు గల కారణాలను పూర్తిస్థాయిలో ముగింపు పలికేందుకు జేసీ పర్యావేక్షణ నూతన ఒరవడిని సృష్టిస్తున్నది.



సీడబ్ల్యూసీ గోదాంను పరిశీలిస్తున్న జేసీ శివకుమార్ (ఫైల్)

గోదాంల్లో ఏం జరుగుతుంది..

గోదాంలలో పలు ఆసక్తికరమైన విషయాలను జేసీ వివరించారు. రేషన్ షాపులకు సరఫరా అయ్యే బియ్యంలో గోదాంల నిర్వహకులు సక్రమంగా అందించడం లేదని, సాక్ష్యదారాలు పూర్తిస్థాయిలో ఉన్నాయని జేసీ పేర్కొన్నారు. రేషన్‌షాపులకు సరఫరా అయ్యే బియ్యం ఒక గూడ్స్ రైలులో జిల్లా కేంద్రానికి సరఫరా అవుతుంటాయి. ఆ బియ్యం సరఫరా సీడబ్ల్యూసీ గోదాంలకు సరైన బరువుతో వస్తున్నాయి. ఈ బరువు సక్రమంగా పూర్తిస్థాయిలో అవసరం మేరకు గోదాంల నుంచి బరువు చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న 804 రేషన్‌షాపులకు అందించాల్సి ఉంటుంది. ప్రతి మూడు నెలలకు ఒక మారు వెయింగ్‌బ్రిడ్జిని చెక్‌చేయాల్సి ఉంటుంది. వారం రోజుల క్రితమే వెయింగ్‌బ్రిడ్జిని పూర్తిస్థాయిలో సంబంధిత సిబ్బంది నిర్వహకులు చెక్ చేయడం జరిగింది. ఈ విషయాన్ని జేసీ పూర్తిస్థాయి పర్యావేక్షణలో వెలుగులోకి వచ్చింది. బియ్యం లోడ్ లారీని ప్రైవేటు వెయింగ్‌బ్రిడ్జిపై వెయింగ్ చేశారు. అనంతరం అదే లారీని నిరంతరం సరఫరా అవుతున్న గోదాంలోని వెయింగ్‌బ్రిడ్జిపై వెయింగ్ చేశారు. ఒక లోడ్‌కు దాదాపు 250 నుంచి 260 కిలోల బరువు తక్కువగా వస్తుందని జేసీ పర్యావేక్షణలో వెల్లడైంది. అనంతరం చిన్నకాంటలో బస్తాతో కూడా ఒక బియ్యం బస్తాను వెయింగ్ చేయడం జరిగింది. ఈ వెయింగ్‌లో కూడా బస్తాలో 500 గ్రాముల నుంచి ఒక కేజీ వరకు బియ్యం బరువు తక్కువగా వస్తున్నట్లు గుర్తించారు. రేషన్‌షాపుల్లో ఈ-పాస్ విధానంతో పూర్తిగా అక్రమాలకు ముగింపు పలకడం జరిగింది. ఈ విధానంను పూర్తిస్థాయిలో గోదాంలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.

గోదాంలు సీజ్..

సీడబ్ల్యూసీ గోదాంలలో జేసీ పర్యావేక్షణలో మూడు రోజుల పాటు ప్రత్యేక నిఘా ఉంచారు. గోదాంలలో బియ్యం సరఫరా ఎందుకు జరుగడం లేదని పూర్తిస్థాయిలో ప్రత్యేక పరిశీలన చేశారు. ప్రత్యేకంగాగోదాంలలోని పలు విభాగాలను పూర్తిస్థాయిలో నాలుగు గంటల పాటు పరిశీలించారు. ఈ పరిశీలనలో అక్రమాలు జరుగుతన్నాయని వెలుగులోకి రావడంతో సీడబ్ల్యూసీలోని గోదాం బీ, సీలను సీజ్ చేయాలని సంబంధిత అధికారులకు జేసీ ఆదేశించి సీజ్ చేయించారు.

నిబంధనల మేరకు..

గోదాంల నుంచి సక్రమంగా రేషన్‌షాపులకు బియ్యం సరఫరా జరుగాల్సి ఉంది. ఈ-పాస్ విధానం అమలు చేయడం వల్ల రేషన్‌షాపుల్లోకి తక్కువ బరువుతో బియ్యం సరఫరా అయితే రేషన్ డీలర్లు లబ్ధిదారులకు అందించే క్రమంలో అర్థం కాని పరిస్థితులు నెలకొంటాయి. ఈ తరుణంలో పూర్తిస్థాయిలో సమస్య ఉన్న గోదాంలలో నుంచి నిబంధనల మేరకు ప్రతి బస్తా 50కిలోలు ఉండే విధంగా నిబంధనలు పాటించాల్సిఉంది. పూర్తిస్థాయిలో చక్కదిద్దేందుకు గోదాంల నిర్వహణపై జేసీ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

ప్రతి నెలా 8వేల టన్నుల బియ్యం సరఫరా..

రేషన్ లబ్ధిదారులకు ప్రతి నెలా 8వేల టన్నుల బియ్యం సరఫరా అవుతోంది. గోదాంల నిర్వహణలో ఏళ్ల తరబడి పూర్తిస్థాయిలో పారదర్శకంగా నడుస్తలేదని తెలుస్తున్నది. గోదాంల నుంచి పూర్తిస్థాయిలో బియ్యం సరఫరా అయితేనే రేషన్ డీలర్లు కూడా పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు బియ్యం అందించేందుకు వీలవుతుంది. దాదాపు 4లక్షల రేషన్‌కార్డులకు రేషన్ సరఫరా జరుగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పారదర్శకంగా బియ్యం అందించేందేందుకు గతంలో ఎప్పుడూ లేని నియమ నిబంధనలను అమలు చేస్తున్నది.

ప్రత్యేక కమిటీ వేశాం..

గోదాంలో జరుగుతున్న క్రయవిక్రయాలకు సంబంధించి పూర్తిస్థాయిలో నివేదికల ఆధారంగా శాఖ కమిషనర్ ఆదేశించడం జరిగింది. గోదాంలో ఏమి జరుగుతుందని పూర్తిస్థాయిలో విచారణకు ప్రత్యేక కమిటీని రాష్ట్ర అధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి ఇద్దరు అధికారులు జిల్లాకు రావడం జరిగింది. ఈ కమిటీలో నాతో పాటు మరొకరు.. రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన ఇద్దరూ అధికారులతో కలిపి నలుగురితో ఈ కమిటీ ఉంటుంది. గోదాంలో జరిగిన వెయింగ్ వ్యత్యాసాలతోపాటు పలు విషయాలను పూర్తిస్థాయిలో సేకరించడం జరుగుతుంది. అవసరమైన నివేదికలను తయారు చేసి కలెక్టర్ ద్వారా రాష్ట్ర అధికారులకు పంపించి చర్యలు తీసుకుంటాం.

– శారదాప్రియదర్శిని, డీఎస్‌వో



పారేవుల వద్ద రంగు మారిన సత్యసాయి ప్లాంట్



పారేవుల వద్ద కృష్ణానీటిని శుద్ధి చేస్తున్న ఫిల్టర్ బెడ్

మిషన్ భగీరథలో విలీనం దిశగా..

సత్యసాయి

- 17ఏళ్లుగా 100 గ్రామాలకు తాగునీరందించిన బృహత్తర పథకం
- ఎల్ అండ్ టీ తో ప్రభుత్వం ఒప్పదం..
- ప్రస్తుత పథకం నుంచి 70 గ్రామాలకు తాగునీరు..
- సత్యసాయి సిబ్బంది సైతం మిషన్ భగీరథలోకి..
- నిర్వహణ బాధ్యతలన్నీ తెలంగాణ ప్రభుత్వానివే..

మక్తల్ రూరల్ : ఇంటింటికీ నల్లాల ద్వారా స్వచ్ఛమైన శుద్ధజలం అందించేందుకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి మక్తల్ నియోజకవర్గంలో వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే అన్ని గ్రామాలకు పైప్‌లైన్లను వేసి నీటి సరఫరాకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగానే మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలకు ఇప్పటికే శుద్ధజలం అందిస్తున్న సత్యసాయి తాగునీటి పథకం సైతం మిషన్ భగీరథలో విలీనం చేయనున్నారు. ఇందుకు గానూ ఇప్పటికే సత్యసాయి ట్రస్టు బోర్డుతో పాటు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఎల్ అండ్ టీ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నది. దీంతో ఇప్పటికే మక్తల్, పేట నియోజకవర్గాల్లోని 100గ్రామాలకు తాగునీటిని అందిస్తున్న సత్యసాయి పథకం రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధానంగా పారేవుల హెడ్‌వర్క్స్ నుంచి జూరాల బ్యాక్‌వాటర్‌తో మక్తల్, పేట ప్రాంతాలకు, జూరాల ప్రాజెక్టు వద్ద గల హెడ్ వర్క్స్‌తో నర్వ మండలానికి తాగునీటిని అందిస్తున్న ఈ పథకాన్ని రూపుమార్చి 70గ్రామాలకు నేరుగా తాగునీటిని అందించనున్నారు.

ప్రారంభం ఇలా..

కృష్ణానది పక్కనే పారుతున్నప్పటికీ మక్తల్ ప్రాంతం తాగునీరు లేక విలవిలలాడుతున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకుని పుట్టపర్తిలోని సత్యసాయి ట్రస్టు బోర్డు స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు ఈ బృహత్తర పథకానికి 2000వ సంవత్సరంలో శ్రీకారం చుట్టింది. పారేవుల, జూరాల వద్ద హెడ్‌వర్క్స్‌ను ఏర్పాటు చేసి కర్ని, ఖానాపూర్, గుడెబల్లూరు, మల్లేపల్లి, తిప్రాస్‌పల్లి, ఊట్కూరు, సింగారం, బసిరెడ్డిపల్లి, కోటకొండ, అప్పక్‌పల్లి, నారాయణపేట, పెద్దకడ్మూరు, నర్వ, జూరాల గ్రామాల్లో పంప్‌హౌస్‌ల ద్వారా మక్తల్, పేట నియోజకవర్గాలతో పాటు పాలమూరు, జడ్చర్ల పట్టణాలకు తాగునీటిని అందించేవారు. అయితే రామన్‌పాడు తాగునీటి పథకం ప్రారంభం కావడంతో పాలమూరు, జడ్చర్లను ఈ పథకం నుంచి మినహాయించి మక్తల్, పేట ప్రాంతాల్లోని 69గ్రామాలకు మాత్రమే పరిమితం చేశారు. సత్యసాయి ట్రస్టుబోర్డు ఈ పథకం నిర్వహణ బాధ్యతలను ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించి నిర్వహణకు నెలకు రూ.30లక్షలను చెల్లిస్తున్నది. మొత్తం 105మంది కార్మికులు ఈ పథకంలో 17ళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. రూ.1200 వేతనం నుంచి పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతం 10నుంచి 12వేల వరకు వేతనంగా చెల్లిస్తున్నారు. కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఈ పథకం బోర్డు కమిటీ సమావేశం ప్రతి ఏడాదికి ఒకసారి నిర్వహించి పథకాన్ని సమీక్షిస్తారు.

ప్రస్తుతం ఇలా..

సత్యసాయి తాగునీటి పథకాన్ని మిషన్ భగీరథలో విలీనం చేయనుండడంతో ప్రస్తుతం ఈ పథకాన్ని ఇప్పటికే ఉన్న పైప్‌లైన్ల ద్వారా 70గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయనున్నారు. మక్తల్, నారాయణపేట పట్టణాలకు మిషన్ భగీరథలో నూతనంగా నిర్మిస్తున్న పైప్‌లైన్ల ద్వారా నీటిని అందించనుండగా, ప్రస్తుత పథకం ద్వారా మాగనూరు, క్రిష్ణ మండలాల్లోని అన్ని గ్రామాలకు మక్తల్, నర్వ మండలాల్లోని కొన్ని గ్రామాలకు తాగునీటిని అందించనున్నారు. ఇప్పటికే పారేవుల హెడ్‌వర్క్స్‌తో పాటు నీటి శుద్ధికేంద్రానికి మిషన్ భగీరథ రంగైన లేత నీలం, ముదురు నీలం రంగులను వేశారు. దీంతో మార్చి నెల నుంచి ప్రభుత్వమే ఈ పథకాన్ని కొనసాగించనున్నది. ఇందులో భాగంగా మాగనూరు, క్రిష్ణ మండలాల్లోని అన్ని గ్రామాలతో పాటు మక్తల్ మండలంలోని కర్ని, ఖానాపూర్, చందాపూర్, చిట్యాల, పంచదేవ్‌పహాడ్, పస్పుల, పారేవుల, ముస్లాయిపల్లి, దాదన్‌పల్లి, అనుగొండ, అంకెన్‌పల్లి, గడ్డంపల్లి, ముష్టిపల్లి, భగవాన్‌పల్లి, చిన్నగోప్లాపూర్, పంచలింగాల, నర్వ మండలంలోని పెద్దకడ్మూరు, బెక్కర్‌పల్లి, ఎల్లంపల్లితో పాటు వనపర్తి జిల్లా పరిధిలోని చంద్రఘడ్, ధర్మాపూర్, మస్తీపూర్, ఆర్‌ఆర్ సెంటర్, నందిమళ్ల, జూరాల వంటి 70గ్రామాలకు పాత పథకం ద్వారానే తాగునీటిని అందించనున్నారు. ప్రస్తుతం ఈ పథకంలో విధులు నిర్వహిస్తున్న 105మంది కార్మికులను సైతం మిషన్ భగీరథలో విలీనం చేసి ప్రభుత్వమే వేతనాలు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు.



పారేవుల వద్ద కృష్ణానది ఒడ్డున ఉన్న హెడ్‌వర్క్స్



కృష్ణానది నుంచి నీటిని పంప్‌హౌస్‌కు తరలించే మోటర్లు

కిక్కే.. కిక్కు!



- భారీగా మద్యం అమ్మకాలు
- ఉమ్మడి జిల్లాలో మూడు నెలల్లోనే రూ.314 కోట్ల మద్యం అమ్మకాలు
- ఇయర్ ఎండింగ్ వేడుకల్లో ఏరులై పారిన మద్యం
- డిసెంబర్ 31 రోజే రూ.5 కోట్ల అమ్మకాలు
- పాలమూరు జిల్లాలో రూ.3.4 కోట్ల సేల్
- అక్టోబర్‌లోనే అత్యధికంగా అమ్మకాలు
- కనిపించని ధరల పెంపు ప్రభావం
- గతేడాదితో పోల్చితే రూ.16 కోట్లు అదనం..

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : పండుగైనా.. పబ్బమైనా.. శుభకార్యమైనా.. చావైనా.. కార్యక్రమాలు ఏమైనా ముక్క.. చుక్క.. ఉండాల్సిందే. వేడుకేదైనా.. మందు కిక్కెల్సాందే. ముక్క దిగాల్సిందే.. ఇలా సందర్భమేమైనా మందు కొనుగోలు చేస్తుండటంతో జిల్లాలో మద్యం కిక్కెక్కింది. మూడు నెలల్లో రూ.314 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. గతంతో పోలిస్తే ఈసారి మద్యం అమ్మకాలు పెరిగాయి. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ యువత మద్యం మత్తులో చిందేశారు. ఒక్కరోజే రూ.5 కోట్ల మద్యం అమ్మారు. అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు జరగడంతో అమ్మకాలు పెరిగాయి. చలి కాలంలో కూడా బీర్ల అమ్మకాలు తగ్గలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా మద్యం తాగేశారు. వేడుకేదైనా.. మనోళ్లు మాత్రం మందుకే ప్రాధాన్యత ఇచ్చారు. ఈసారి వ్యవసాయం లాభాల బాటలో ఉండటం కూడా మద్యం అమ్మకాలు పెరిగేందుకు దోహదపడ్డాయని అధికారులు చెబుతున్నారు. అయితే ఇటీవల ధరలు పెరిగినా కూడా అమ్మకాలు జోరు మాత్రం తగ్గలేదు.

మద్యానికి భలే గిరాకీ

జిల్లాలో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీతో ఈ ఏడాది మొదట్లోనే విక్రయాలు అత్యధికంగా పెరిగాయి. మందుబాబుల కొనుగోళ్లతో ప్రభుత్వాదాయానికి భారీగా ఆదాయం చేకూరింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 164 మద్యం దుకాణాలున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో ఈ మద్యం దుకాణాలకు టెండర్లు నిర్వహించారు. టెండర్ల నిర్వహణ సమయంలో ప్రభుత్వానికి రూ.38 కోట్ల ఆదాయం వచ్చింది. ఆక్టోబర్ 1 నుంచి కొత్తగా టెండర్లు దక్కించుకున్న వారికి దుకాణాలు అప్పగించారు. అప్పటి నుంచి ఈ మూడు నెలల కాలంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత ఏడాదితో పోలిస్తే ఈసారి మద్యం ఎక్కువగా అమ్ముడైంది. ఈ మూడు నెలల వ్యవధిలోనే రూ.314 కోట్ల మద్యం తాగేశారు. డిసెంబర్ 31న మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ఒక్కరోజే రూ.5 కోట్ల మద్యం అమ్మేశారు. కేవలం పాలమూరు జిల్లాలోనే ఇయర్ ఎండింగ్ రోజు మద్యం ప్రియులు రూ.3.4 కోట్ల మద్యం తాగేశారు.

పంటల సాగుతో పెరిగిన అమ్మకాలు

ఈసారి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 164 మద్యం దుకాణాలుండగా.. ఈ మూడు నెలల కాలంలో రూ. 314 కోట్ల మద్యం కొనుగోలు చేశారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈసారి మద్యం విక్రయాలు పెరిగాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట, మక్తల్‌తో పాటుగా ఉమ్మడి జిల్లాలోని నాగర్‌కర్నూల్, గద్వాల ప్రాంతాల్లో మద్యం విక్రయాలు ఈసారి అత్యధికంగా సాగాయి. గతంలో మద్యం కొనుగోళ్లు తక్కువగా ఉండే మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాల్లో ఈసారి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలను మళ్లించడం.. చెరువులను నింపడంతో సాగు గణనీయంగా పెరిగింది. దీంతో వానకాలంలో సాగైన పంట లు దిగుబడి రావడం.. ధాన్యం విక్రయించాక వచ్చిన డబ్బులు చేతిలో ఉండటంతో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయని చెప్పొచ్చు.

డిసెంబర్ 31న ఫుల్ జోష్

2017 సంవత్సరం ఆఖరులో మందుబాబులు ఫుల్ జోష్ చూపించారు. మద్యం తెగ తాగేశారు. గతంతో పోలిస్తే.. 24 శాతం ఎక్కువగా మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా డిసెంబర్ 31కి ముందు కూడా మద్యాన్ని ఎక్కువ కొనుగోలు చేశారని తేలింది. డిసెంబర్ 31న ఒక్క రోజు అబ్కారీ శాఖ లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో రూ.5 కోట్ల మద్యం తాగేశారు. అంతకు ముందు రోజుల్లో కూడా భారీగానే కొనుగోలు చేశారు. పోలీసులు ఈసారి భారీ ఆంక్షలు విధించడంతో ముందు నుంచే మద్యం కొనుగోళ్లు మొదలయ్యాయి. డిసెంబర్ 28న రూ. 5.59 కోట్లు, డిసెంబర్ 29న రూ.7.75 కోట్లు, 30న రూ.5.67 కోట్లు, డిసెంబర్ 31న రూ.5 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. గతేడాది డిసెంబర్ చివరి నాలుగు రోజుల్లో రూ.19.28 కోట్ల మద్యం విక్రయాలు జరిగితే ఈ ఏడాది మాత్రం రూ.24.01 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.

నెల	అమ్మిన మద్యం
అక్టోబర్	రూ.112 కోట్లు
నవంబర్	రూ. 98 కోట్లు
డిసెంబర్	రూ.104 కోట్లు
డిసెంబర్ 31	రూ. 5 కోట్లు

రూ.16 కోట్లు అ'ధనం'

కాలం కలిసి రావడంతో ప్రజానీకం కూడా పండుగలు, పబ్బాలను ఈసారి భారీగా జరుపుకున్నారు. మద్యం అమ్మకాలు దీన్ని రుజువు చేస్తున్నాయి. గ్రామాల్లో కూడా మద్యం విక్రయాలు ఊహించని రీతిలో సాగాయి. గతేడాది ఆక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో మొత్తం రూ.298 కోట్ల మద్యం అమ్మితే.. ఈ ఏడాది ఈ మూడు నెలల కాలంలో రూ.314 కోట్ల విక్రయాలు జరిగాయి. అంటే గతేడాదితో పోల్చితే ఈసారి రూ.16 కోట్లు అదనంగా అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది నవంబర్‌లో కొంత మేరకు అమ్మకాలు తగ్గాయి.. ఎందుకంటే కార్తీకమాసం, ఇతర పండుగలు, జాతర్ల సందర్భంగా కొంత తగ్గినట్లు అధికారులు భావిస్తున్నారు.

మద్యం అమ్మకాలు పెరిగాయి..

గతంలో కరువు ఉన్న ప్రాంతాల్లోని బీడు పొలాల్లో ఈసారి కృష్ణా జలాలు పారాయి. దీంతో పంటలు దిగుబడి బాగా పెరిగింది. వానకాలం పంట చేతికి రావడం.. ధాన్యం విక్రయించిన డబ్బులు చేతిలో ఉండటంతో మద్యం అమ్మకాలు ఈ ఏడాది మొదట్నుంచే పెరిగాయి. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీ కూడా అమ్మకాలు పెరిగేందుకు సహకరించింది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాల్లో పంటలు ఎక్కువ సాగు కావడంతో ఈ ప్రాంతాల్లో మద్యం కూడా ఎక్కువగా అమ్ముడైంది.

– జయసేనారెడ్డి, ఉమ్మడి జిల్లాల డీసీ, మహబూబ్‌నగర్



గోదాంలో.. ఏం జరుగుతోంది?

- ఈ-పాస్‌తో అక్రమాలకు చెక్ పడిందా?
- గోదాంలో ఈ-పాస్ విధానం అమలు కావట్లే..
- లారీ లోడ్‌కు దాదాపు 250 కిలోల బరువు తక్కువ
- స్వయంగా జేసీ పరిశీలనలో అనేక నిజాలు వెలుగులోకి..
- శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు ఆధారాలతో నివేదికలు
- డీలర్లు చేసిన ఫిర్యాదుతో గోదాంలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన జేసీ
- కడుపు నింపే బియ్యంపై కోత కోస్తున్న గోదాంల నిర్వాహకులు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : గోదాంలో ఏం జరుగుతుంది. ఇదో హర్రర్ కథమాత్రం కాదు. ప్రతినెల రేషన్ షాపుల ద్వారా తీసుకునే రేషన్‌బియ్యం కథ. ఈ కథ ప్రతి డీలర్‌తో పాటు ప్రతి వినియోగదారుడు బలైపోతున్నారు. గోదాంలో జరుగుతున్న అక్రమాలను రెడ్‌హ్యాండెడ్‌గా వెలుగులోకి వచ్చిన రియల్ కథ ఇది. బస్తాలో 50కిలోల బియ్యం ఉంటాయి. ఈ విషయం అందరికీ తెలిసిందే. కాగా ఇక్కడ రేషన్‌షాపులకు పంపించే ప్రతి బస్తాలో 49కిలోల 500 గ్రాములు, 49కిలోలు బరువుతో 50 కిలోల బస్తాగా బయటకు బయలుదేరుతుంది. ఇదేమిటీ అరకిలో.. కిలో బస్తాలో తక్కువ చేస్తే అంత అక్రమాలు జరిగినట్లు అనుకుంటే పొరపాటు పడినట్లే అవుతుంది. ఇక్కడ బస్తా అంటే ఒక్క బస్తా రెండు బస్తాలు కాదు నెలకు వెలాది బస్తాల్లో బియ్యం సంచులు పేదలకు పంపిణీ చేసేందుకు రేషన్ షాపులకు వెళ్తాయి. వేలాది బస్తాల్లో ప్రతి నెల సక్రమంగా బియ్యం రేషన్ షాపుల్లో సమాన బరువుతో తీసుకునే క్రమంలో ఈ కథ వేలాల.. లక్షల్లో.. కాదు, కోట్లలో అవినీతి అక్రమాలకు నిలయంగా మారుతుందని జాయింట్ కలెక్టర్ కిల్లు శివకుమార్‌నాయుడు ప్రత్యేక పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వం మార్కెట్‌లో కిలో బియ్యం రూ.27లకు కొనుగోలు చేసి, రూ.1కే కిలో బియ్యం రేషన్‌కార్డుదారులకు అందిస్తుంది. ట్రాన్స్‌పోర్టు ఖర్చులకు సరిపోని ధరను బియ్యానికి కేటాయించి భారమైన ప్రజా శ్రేయస్సులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం బాధ్యతతో పనిచేస్తుంది. ఇక్కడి వరకు ప్రభుత్వ తన పని తాను చేసుకుంటూ ముందుకెళ్తున్నా అక్రమార్కులు మాత్రం తమ దందా ఏదో ఒక కోణంలో ముందుకు సాగిస్తున్నారు. రేషన్ షాపులో బియ్యం అవకతవకలు జరుగుతున్నాయని గుర్తించిన సర్కారు జిల్లాలో ఈ-పాస్ విధానాన్ని అమలు చేసి అర్హులైన వారందరికీ పారదర్శకంగా ప్రతినెల రేషన్ అందిస్తున్న విషయం విధితమే. రేషన్ షాపులకు సరఫరా చేసి జిల్లా కేంద్రంలోని గోదాంల్లో బియ్యం సరఫరా సక్రమంగా జరుగడం లేదని ఈ-పాస్ విధానం అమలు చేసినప్పటీ నుంచి గోదాంల నిర్వహకులపై ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఈ-పాస్ విధానంతో బియ్యం సక్రమంగా గ్రాములు తేడా లేకుండా అందజేస్తున్నాం. తమకు మాత్రం 50కిలోల బస్తాకు బస్తా బరువు పోను అర కిలో, కిలో తేడా వస్తుందని, ఇలా ప్రతి బస్తాలో తక్కువ ఉంటే లబ్ధిదారులకు ఎలా సక్రమంగా అందించాలని డీలర్లు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం పరిగణలోకి తీసుకున్న జేసీ పూర్తిస్థాయిలో బియ్యం సరఫరా గోదాంల నుంచి సక్రమంగా జరుగుతుందా ? లేదా ? అనే కోణంలో పర్యావేక్షణ ప్రారంభించారు. ఈ తరుణంలో మూడు రోజులు గోదాంలపై నిఘా ఉంచి పలు విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. దీంతో గోదాంలో తక్కువ బరువు గల కారణాలను పూర్తిస్థాయిలో ముగింపు పలికేందుకు జేసీ పర్యావేక్షణ నూతన ఒరవడిని సృష్టిస్తున్నది.


సీడబ్ల్యూసీ గోదాంను పరిశీలిస్తున్న జేసీ శివకుమార్ (ఫైల్)

గోదాంల్లో ఏం జరుగుతుంది..

గోదాంలలో పలు ఆసక్తికరమైన విషయాలను జేసీ వివరించారు. రేషన్ షాపులకు సరఫరా అయ్యే బియ్యంలో గోదాంల నిర్వహకులు సక్రమంగా అందించడం లేదని, సాక్ష్యదారాలు పూర్తిస్థాయిలో ఉన్నాయని జేసీ పేర్కొన్నారు. రేషన్‌షాపులకు సరఫరా అయ్యే బియ్యం ఒక గూడ్స్ రైలులో జిల్లా కేంద్రానికి సరఫరా అవుతుంటాయి. ఆ బియ్యం సరఫరా సీడబ్ల్యూసీ గోదాంలకు సరైన బరువుతో వస్తున్నాయి. ఈ బరువు సక్రమంగా పూర్తిస్థాయిలో అవసరం మేరకు గోదాంల నుంచి బరువు చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న 804 రేషన్‌షాపులకు అందించాల్సి ఉంటుంది. ప్రతి మూడు నెలలకు ఒక మారు వెయింగ్‌బ్రిడ్జిని చెక్‌చేయాల్సి ఉంటుంది. వారం రోజుల క్రితమే వెయింగ్‌బ్రిడ్జిని పూర్తిస్థాయిలో సంబంధిత సిబ్బంది నిర్వహకులు చెక్ చేయడం జరిగింది. ఈ విషయాన్ని జేసీ పూర్తిస్థాయి పర్యావేక్షణలో వెలుగులోకి వచ్చింది. బియ్యం లోడ్ లారీని ప్రైవేటు వెయింగ్‌బ్రిడ్జిపై వెయింగ్ చేశారు. అనంతరం అదే లారీని నిరంతరం సరఫరా అవుతున్న గోదాంలోని వెయింగ్‌బ్రిడ్జిపై వెయింగ్ చేశారు. ఒక లోడ్‌కు దాదాపు 250 నుంచి 260 కిలోల బరువు తక్కువగా వస్తుందని జేసీ పర్యావేక్షణలో వెల్లడైంది. అనంతరం చిన్నకాంటలో బస్తాతో కూడా ఒక బియ్యం బస్తాను వెయింగ్ చేయడం జరిగింది. ఈ వెయింగ్‌లో కూడా బస్తాలో 500 గ్రాముల నుంచి ఒక కేజీ వరకు బియ్యం బరువు తక్కువగా వస్తున్నట్లు గుర్తించారు. రేషన్‌షాపుల్లో ఈ-పాస్ విధానంతో పూర్తిగా అక్రమాలకు ముగింపు పలకడం జరిగింది. ఈ విధానంను పూర్తిస్థాయిలో గోదాంలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.

గోదాంలు సీజ్..

సీడబ్ల్యూసీ గోదాంలలో జేసీ పర్యావేక్షణలో మూడు రోజుల పాటు ప్రత్యేక నిఘా ఉంచారు. గోదాంలలో బియ్యం సరఫరా ఎందుకు జరుగడం లేదని పూర్తిస్థాయిలో ప్రత్యేక పరిశీలన చేశారు. ప్రత్యేకంగాగోదాంలలోని పలు విభాగాలను పూర్తిస్థాయిలో నాలుగు గంటల పాటు పరిశీలించారు. ఈ పరిశీలనలో అక్రమాలు జరుగుతన్నాయని వెలుగులోకి రావడంతో సీడబ్ల్యూసీలోని గోదాం బీ, సీలను సీజ్ చేయాలని సంబంధిత అధికారులకు జేసీ ఆదేశించి సీజ్ చేయించారు.

నిబంధనల మేరకు..

గోదాంల నుంచి సక్రమంగా రేషన్‌షాపులకు బియ్యం సరఫరా జరుగాల్సి ఉంది. ఈ-పాస్ విధానం అమలు చేయడం వల్ల రేషన్‌షాపుల్లోకి తక్కువ బరువుతో బియ్యం సరఫరా అయితే రేషన్ డీలర్లు లబ్ధిదారులకు అందించే క్రమంలో అర్థం కాని పరిస్థితులు నెలకొంటాయి. ఈ తరుణంలో పూర్తిస్థాయిలో సమస్య ఉన్న గోదాంలలో నుంచి నిబంధనల మేరకు ప్రతి బస్తా 50కిలోలు ఉండే విధంగా నిబంధనలు పాటించాల్సిఉంది. పూర్తిస్థాయిలో చక్కదిద్దేందుకు గోదాంల నిర్వహణపై జేసీ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

ప్రతి నెలా 8వేల టన్నుల బియ్యం సరఫరా..

రేషన్ లబ్ధిదారులకు ప్రతి నెలా 8వేల టన్నుల బియ్యం సరఫరా అవుతోంది. గోదాంల నిర్వహణలో ఏళ్ల తరబడి పూర్తిస్థాయిలో పారదర్శకంగా నడుస్తలేదని తెలుస్తున్నది. గోదాంల నుంచి పూర్తిస్థాయిలో బియ్యం సరఫరా అయితేనే రేషన్ డీలర్లు కూడా పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు బియ్యం అందించేందుకు వీలవుతుంది. దాదాపు 4లక్షల రేషన్‌కార్డులకు రేషన్ సరఫరా జరుగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పారదర్శకంగా బియ్యం అందించేందేందుకు గతంలో ఎప్పుడూ లేని నియమ నిబంధనలను అమలు చేస్తున్నది.

ప్రత్యేక కమిటీ వేశాం..

గోదాంలో జరుగుతున్న క్రయవిక్రయాలకు సంబంధించి పూర్తిస్థాయిలో నివేదికల ఆధారంగా శాఖ కమిషనర్ ఆదేశించడం జరిగింది. గోదాంలో ఏమి జరుగుతుందని పూర్తిస్థాయిలో విచారణకు ప్రత్యేక కమిటీని రాష్ట్ర అధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి ఇద్దరు అధికారులు జిల్లాకు రావడం జరిగింది. ఈ కమిటీలో నాతో పాటు మరొకరు.. రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన ఇద్దరూ అధికారులతో కలిపి నలుగురితో ఈ కమిటీ ఉంటుంది. గోదాంలో జరిగిన వెయింగ్ వ్యత్యాసాలతోపాటు పలు విషయాలను పూర్తిస్థాయిలో సేకరించడం జరుగుతుంది. అవసరమైన నివేదికలను తయారు చేసి కలెక్టర్ ద్వారా రాష్ట్ర అధికారులకు పంపించి చర్యలు తీసుకుంటాం.

– శారదాప్రియదర్శిని, డీఎస్‌వో


పారేవుల వద్ద రంగు మారిన సత్యసాయి ప్లాంట్


పారేవుల వద్ద కృష్ణానీటిని శుద్ధి చేస్తున్న ఫిల్టర్ బెడ్

మిషన్ భగీరథలో విలీనం దిశగా..

సత్యసాయి

- 17ఏళ్లుగా 100 గ్రామాలకు తాగునీరందించిన బృహత్తర పథకం
- ఎల్ అండ్ టీ తో ప్రభుత్వం ఒప్పదం..
- ప్రస్తుత పథకం నుంచి 70 గ్రామాలకు తాగునీరు..
- సత్యసాయి సిబ్బంది సైతం మిషన్ భగీరథలోకి..
- నిర్వహణ బాధ్యతలన్నీ తెలంగాణ ప్రభుత్వానివే..

మక్తల్ రూరల్ : ఇంటింటికీ నల్లాల ద్వారా స్వచ్ఛమైన శుద్ధజలం అందించేందుకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి మక్తల్ నియోజకవర్గంలో వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే అన్ని గ్రామాలకు పైప్‌లైన్లను వేసి నీటి సరఫరాకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగానే మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలకు ఇప్పటికే శుద్ధజలం అందిస్తున్న సత్యసాయి తాగునీటి పథకం సైతం మిషన్ భగీరథలో విలీనం చేయనున్నారు. ఇందుకు గానూ ఇప్పటికే సత్యసాయి ట్రస్టు బోర్డుతో పాటు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఎల్ అండ్ టీ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నది. దీంతో ఇప్పటికే మక్తల్, పేట నియోజకవర్గాల్లోని 100గ్రామాలకు తాగునీటిని అందిస్తున్న సత్యసాయి పథకం రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధానంగా పారేవుల హెడ్‌వర్క్స్ నుంచి జూరాల బ్యాక్‌వాటర్‌తో మక్తల్, పేట ప్రాంతాలకు, జూరాల ప్రాజెక్టు వద్ద గల హెడ్ వర్క్స్‌తో నర్వ మండలానికి తాగునీటిని అందిస్తున్న ఈ పథకాన్ని రూపుమార్చి 70గ్రామాలకు నేరుగా తాగునీటిని అందించనున్నారు.

ప్రారంభం ఇలా..

కృష్ణానది పక్కనే పారుతున్నప్పటికీ మక్తల్ ప్రాంతం తాగునీరు లేక విలవిలలాడుతున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకుని పుట్టపర్తిలోని సత్యసాయి ట్రస్టు బోర్డు స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు ఈ బృహత్తర పథకానికి 2000వ సంవత్సరంలో శ్రీకారం చుట్టింది. పారేవుల, జూరాల వద్ద హెడ్‌వర్క్స్‌ను ఏర్పాటు చేసి కర్ని, ఖానాపూర్, గుడెబల్లూరు, మల్లేపల్లి, తిప్రాస్‌పల్లి, ఊట్కూరు, సింగారం, బసిరెడ్డిపల్లి, కోటకొండ, అప్పక్‌పల్లి, నారాయణపేట, పెద్దకడ్మూరు, నర్వ, జూరాల గ్రామాల్లో పంప్‌హౌస్‌ల ద్వారా మక్తల్, పేట నియోజకవర్గాలతో పాటు పాలమూరు, జడ్చర్ల పట్టణాలకు తాగునీటిని అందించేవారు. అయితే రామన్‌పాడు తాగునీటి పథకం ప్రారంభం కావడంతో పాలమూరు, జడ్చర్లను ఈ పథకం నుంచి మినహాయించి మక్తల్, పేట ప్రాంతాల్లోని 69గ్రామాలకు మాత్రమే పరిమితం చేశారు. సత్యసాయి ట్రస్టుబోర్డు ఈ పథకం నిర్వహణ బాధ్యతలను ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించి నిర్వహణకు నెలకు రూ.30లక్షలను చెల్లిస్తున్నది. మొత్తం 105మంది కార్మికులు ఈ పథకంలో 17ళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. రూ.1200 వేతనం నుంచి పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతం 10నుంచి 12వేల వరకు వేతనంగా చెల్లిస్తున్నారు. కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఈ పథకం బోర్డు కమిటీ సమావేశం ప్రతి ఏడాదికి ఒకసారి నిర్వహించి పథకాన్ని సమీక్షిస్తారు.

ప్రస్తుతం ఇలా..

సత్యసాయి తాగునీటి పథకాన్ని మిషన్ భగీరథలో విలీనం చేయనుండడంతో ప్రస్తుతం ఈ పథకాన్ని ఇప్పటికే ఉన్న పైప్‌లైన్ల ద్వారా 70గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయనున్నారు. మక్తల్, నారాయణపేట పట్టణాలకు మిషన్ భగీరథలో నూతనంగా నిర్మిస్తున్న పైప్‌లైన్ల ద్వారా నీటిని అందించనుండగా, ప్రస్తుత పథకం ద్వారా మాగనూరు, క్రిష్ణ మండలాల్లోని అన్ని గ్రామాలకు మక్తల్, నర్వ మండలాల్లోని కొన్ని గ్రామాలకు తాగునీటిని అందించనున్నారు. ఇప్పటికే పారేవుల హెడ్‌వర్క్స్‌తో పాటు నీటి శుద్ధికేంద్రానికి మిషన్ భగీరథ రంగైన లేత నీలం, ముదురు నీలం రంగులను వేశారు. దీంతో మార్చి నెల నుంచి ప్రభుత్వమే ఈ పథకాన్ని కొనసాగించనున్నది. ఇందులో భాగంగా మాగనూరు, క్రిష్ణ మండలాల్లోని అన్ని గ్రామాలతో పాటు మక్తల్ మండలంలోని కర్ని, ఖానాపూర్, చందాపూర్, చిట్యాల, పంచదేవ్‌పహాడ్, పస్పుల, పారేవుల, ముస్లాయిపల్లి, దాదన్‌పల్లి, అనుగొండ, అంకెన్‌పల్లి, గడ్డంపల్లి, ముష్టిపల్లి, భగవాన్‌పల్లి, చిన్నగోప్లాపూర్, పంచలింగాల, నర్వ మండలంలోని పెద్దకడ్మూరు, బెక్కర్‌పల్లి, ఎల్లంపల్లితో పాటు వనపర్తి జిల్లా పరిధిలోని చంద్రఘడ్, ధర్మాపూర్, మస్తీపూర్, ఆర్‌ఆర్ సెంటర్, నందిమళ్ల, జూరాల వంటి 70గ్రామాలకు పాత పథకం ద్వారానే తాగునీటిని అందించనున్నారు. ప్రస్తుతం ఈ పథకంలో విధులు నిర్వహిస్తున్న 105మంది కార్మికులను సైతం మిషన్ భగీరథలో విలీనం చేసి ప్రభుత్వమే వేతనాలు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు.


పారేవుల వద్ద కృష్ణానది ఒడ్డున ఉన్న హెడ్‌వర్క్స్


కృష్ణానది నుంచి నీటిని పంప్‌హౌస్‌కు తరలించే మోటర్లు

కిక్కే.. కిక్కు!



- భారీగా మద్యం అమ్మకాలు
- ఉమ్మడి జిల్లాలో మూడు నెలల్లోనే రూ.314 కోట్ల మద్యం అమ్మకాలు
- ఇయర్ ఎండింగ్ వేడుకల్లో ఏరులై పారిన మద్యం
- డిసెంబర్ 31 రోజే రూ.5 కోట్ల అమ్మకాలు
- పాలమూరు జిల్లాలో రూ.3.4 కోట్ల సేల్
- అక్టోబర్‌లోనే అత్యధికంగా అమ్మకాలు
- కనిపించని ధరల పెంపు ప్రభావం
- గతేడాదితో పోల్చితే రూ.16 కోట్లు అదనం..

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : పండుగైనా.. పబ్బమైనా.. శుభకార్యమైనా.. చావైనా.. కార్యక్రమాలు ఏమైనా ముక్క.. చుక్క.. ఉండాల్సిందే. వేడుకేదైనా.. మందు కిక్కెల్సాందే. ముక్క దిగాల్సిందే.. ఇలా సందర్భమేమైనా మందు కొనుగోలు చేస్తుండటంతో జిల్లాలో మద్యం కిక్కెక్కింది. మూడు నెలల్లో రూ.314 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. గతంతో పోలిస్తే ఈసారి మద్యం అమ్మకాలు పెరిగాయి. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ యువత మద్యం మత్తులో చిందేశారు. ఒక్కరోజే రూ.5 కోట్ల మద్యం అమ్మారు. అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు జరగడంతో అమ్మకాలు పెరిగాయి. చలి కాలంలో కూడా బీర్ల అమ్మకాలు తగ్గలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా మద్యం తాగేశారు. వేడుకేదైనా.. మనోళ్లు మాత్రం మందుకే ప్రాధాన్యత ఇచ్చారు. ఈసారి వ్యవసాయం లాభాల బాటలో ఉండటం కూడా మద్యం అమ్మకాలు పెరిగేందుకు దోహదపడ్డాయని అధికారులు చెబుతున్నారు. అయితే ఇటీవల ధరలు పెరిగినా కూడా అమ్మకాలు జోరు మాత్రం తగ్గలేదు.

మద్యానికి భలే గిరాకీ

జిల్లాలో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీతో ఈ ఏడాది మొదట్లోనే విక్రయాలు అత్యధికంగా పెరిగాయి. మందుబాబుల కొనుగోళ్లతో ప్రభుత్వాదాయానికి భారీగా ఆదాయం చేకూరింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 164 మద్యం దుకాణాలున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో ఈ మద్యం దుకాణాలకు టెండర్లు నిర్వహించారు. టెండర్ల నిర్వహణ సమయంలో ప్రభుత్వానికి రూ.38 కోట్ల ఆదాయం వచ్చింది. ఆక్టోబర్ 1 నుంచి కొత్తగా టెండర్లు దక్కించుకున్న వారికి దుకాణాలు అప్పగించారు. అప్పటి నుంచి ఈ మూడు నెలల కాలంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత ఏడాదితో పోలిస్తే ఈసారి మద్యం ఎక్కువగా అమ్ముడైంది. ఈ మూడు నెలల వ్యవధిలోనే రూ.314 కోట్ల మద్యం తాగేశారు. డిసెంబర్ 31న మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ఒక్కరోజే రూ.5 కోట్ల మద్యం అమ్మేశారు. కేవలం పాలమూరు జిల్లాలోనే ఇయర్ ఎండింగ్ రోజు మద్యం ప్రియులు రూ.3.4 కోట్ల మద్యం తాగేశారు.

పంటల సాగుతో పెరిగిన అమ్మకాలు

ఈసారి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 164 మద్యం దుకాణాలుండగా.. ఈ మూడు నెలల కాలంలో రూ. 314 కోట్ల మద్యం కొనుగోలు చేశారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈసారి మద్యం విక్రయాలు పెరిగాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట, మక్తల్‌తో పాటుగా ఉమ్మడి జిల్లాలోని నాగర్‌కర్నూల్, గద్వాల ప్రాంతాల్లో మద్యం విక్రయాలు ఈసారి అత్యధికంగా సాగాయి. గతంలో మద్యం కొనుగోళ్లు తక్కువగా ఉండే మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాల్లో ఈసారి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలను మళ్లించడం.. చెరువులను నింపడంతో సాగు గణనీయంగా పెరిగింది. దీంతో వానకాలంలో సాగైన పంట లు దిగుబడి రావడం.. ధాన్యం విక్రయించాక వచ్చిన డబ్బులు చేతిలో ఉండటంతో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయని చెప్పొచ్చు.

డిసెంబర్ 31న ఫుల్ జోష్

2017 సంవత్సరం ఆఖరులో మందుబాబులు ఫుల్ జోష్ చూపించారు. మద్యం తెగ తాగేశారు. గతంతో పోలిస్తే.. 24 శాతం ఎక్కువగా మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా డిసెంబర్ 31కి ముందు కూడా మద్యాన్ని ఎక్కువ కొనుగోలు చేశారని తేలింది. డిసెంబర్ 31న ఒక్క రోజు అబ్కారీ శాఖ లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో రూ.5 కోట్ల మద్యం తాగేశారు. అంతకు ముందు రోజుల్లో కూడా భారీగానే కొనుగోలు చేశారు. పోలీసులు ఈసారి భారీ ఆంక్షలు విధించడంతో ముందు నుంచే మద్యం కొనుగోళ్లు మొదలయ్యాయి. డిసెంబర్ 28న రూ. 5.59 కోట్లు, డిసెంబర్ 29న రూ.7.75 కోట్లు, 30న రూ.5.67 కోట్లు, డిసెంబర్ 31న రూ.5 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. గతేడాది డిసెంబర్ చివరి నాలుగు రోజుల్లో రూ.19.28 కోట్ల మద్యం విక్రయాలు జరిగితే ఈ ఏడాది మాత్రం రూ.24.01 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.

నెల	అమ్మిన మద్యం
అక్టోబర్	రూ.112 కోట్లు
నవంబర్	రూ. 98 కోట్లు
డిసెంబర్	రూ.104 కోట్లు
డిసెంబర్ 31	రూ. 5 కోట్లు

రూ.16 కోట్లు అ'ధనం'

కాలం కలిసి రావడంతో ప్రజానీకం కూడా పండుగలు, పబ్బాలను ఈసారి భారీగా జరుపుకున్నారు. మద్యం అమ్మకాలు దీన్ని రుజువు చేస్తున్నాయి. గ్రామాల్లో కూడా మద్యం విక్రయాలు ఊహించని రీతిలో సాగాయి. గతేడాది ఆక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో మొత్తం రూ.298 కోట్ల మద్యం అమ్మితే.. ఈ ఏడాది ఈ మూడు నెలల కాలంలో రూ.314 కోట్ల విక్రయాలు జరిగాయి. అంటే గతేడాదితో పోల్చితే ఈసారి రూ.16 కోట్లు అదనంగా అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది నవంబర్‌లో కొంత మేరకు అమ్మకాలు తగ్గాయి.. ఎందుకంటే కార్తీకమాసం, ఇతర పండుగలు, జాతర్ల సందర్భంగా కొంత తగ్గినట్లు అధికారులు భావిస్తున్నారు.



మద్యం అమ్మకాలు పెరిగాయి..

గతంలో కరువు ఉన్న ప్రాంతాల్లోని బీడు పొలాల్లో ఈసారి కృష్ణా జలాలు పారాయి. దీంతో పంటలు దిగుబడి బాగా పెరిగింది. వానకాలం పంట చేతికి రావడం.. ధాన్యం విక్రయించిన డబ్బులు చేతిలో ఉండటంతో మద్యం అమ్మకాలు ఈ ఏడాది మొదట్నుంచే పెరిగాయి. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీ కూడా అమ్మకాలు పెరిగేందుకు సహకరించింది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాల్లో పంటలు ఎక్కువ సాగు కావడంతో ఈ ప్రాంతాల్లో మద్యం కూడా ఎక్కువగా అమ్ముడైంది.

– జయసేనారెడ్డి, ఉమ్మడి జిల్లాల డీసీ, మహబూబ్‌నగర్

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



1) **In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?**
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh
2) **The new Foreign Secretary of India is..?**
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta
3) **Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?**
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player
4) **Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?**
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh
5) **The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?**
a. India b. Australia
c. Norway d. Bhutan
6) **Name the country that has launched the world's largest human genome research project ?**
a. Japan b. China
c. Bhutan d. India
7) **Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?**
a. 30th b. 31st c. 32nd d. 34th
8) **Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?**
a. 59th b. 60th c. 63rd d. 61st
9) **Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?**
a. Israel b. Iran
c. Italy d. India
10) **The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?**
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati
11) **Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?**
a. 70th b. 71st c. 74th d. 78th
12) **Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?**
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo
13) **Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?**
a. Bronze b. Silver
c. Gold d. None
14) **Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?**
a.77th b.78th c.79th d.80th
15) **India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?**
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange
16) **As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?**
a. 2nd b. 3rd c. 4th d. 5th
17) **In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?**
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim
18) **Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?**
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel
19) **The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?**
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla
20) **Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?**
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma
21) **Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?**
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora
22) **Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?**
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal
23) **The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?**
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday
24) **According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?**
a. China b. Japan
c. Myanmar d. India
25) **Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?**
a. Samsung b. Micromax
c. Redmi d. None
26) **The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?**
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary
27) **President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?**
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka
28) **The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?**
a. Paris b. Singapore
c. London d. Hongkong
29) **In which country, The world's tallest and longest glass floor bridge has been opened?**
a. Japan b. Bangladesh
c. China d. India
30) **India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?**
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

తపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి లక్ష్మారెడ్డి



తపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆ సంఘం నాయకులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల వైద్య బిల్లులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం సునీల్, రాష్ట్ర నాయకులు బాబునాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు విద్యులత, జడ్చర్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్‌గౌడ్, మన్యంకొండ, నాయకులు మధుసూదన్, కృష్ణకుమార్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జీహెచ్‌ఎం అసోసియేషన్ నేతలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : నూతన సంవత్సరం సందర్భంగా జీహెచ్‌ఎం అసోసియేషన్ నేతలు బుధవారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి జీహెచ్‌ఎం అసోసియేన్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ ఆధ్వర్యంలో పలువురు చేరుకొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, పాఠశాలలోని మౌలిక సదుపాయాలు తదితర వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన పలువురు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నేతలు వెంకటేశ్వర్లుగౌడ్, అప్పారావు, గోవర్దన్‌గౌడ్, రాములు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జీటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఈవో సోమిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యకమంలో ఏఎంవో హేమచంద్రుడు, జీటీఏ నేతలు వెంకట కృష్ణయ్య, అబ్దుల్ వహీద్, రమేష్, విజయ్‌భాస్కర్ చాంద్య, శ్రీనివాస్‌రెడ్డి, రఘురాంరెడ్డి, హన్మంతు, శ్రీనివాసులు, వేద ప్రకాష్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నీలో తెలంగాణ జట్టు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ : గుజరాత్ రాష్ట్రంలో ఈనెల 7 వరకు జరగనున్న జాతీయస్థాయి అండర్-17 ఎస్‌జీఎఫ్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో రాష్ట్ర బాలబాలికల జట్లు పాల్గొన్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ హన్మంతుగౌడ్ తెలిపారు. బుధవారం నిర్వహించిన మార్చ్ పస్ట్‌లో రాష్ట్ర క్రీడాకారులు పాల్గొన్నారని పేర్కొన్నారు. జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నీలో రాష్ట్ర జట్టు విజయం కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వివరించారు. రాష్ట్ర జట్లవెంట ఎస్‌జీఎఫ్ సహాయ కార్యదర్శి వేణుగోపాల్, మేనేజర్ జగన్మోహన్‌గౌడ్ తదితరులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



టేబుల్ టెన్నిస్ టోర్నీలో పాల్గొన్న బాలికల జట్టు

పంట సాగులో.. ఆదర్శంగా నిలవాలి

- రైతులు నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలి
- తక్కువ నీటితో ఎక్కువ పంట పండించాలి
- రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో సాగులో విప్లవాత్మక మార్పు
- నీటి పారుదల శాఖ ఎస్‌ఈ ఆనంద్‌సాగర్
- రైతుల ట్రైనింగ్ టూర్ ప్రారంభం



ట్రైనింగ్ టూర్‌కు బయలుదేరిన రైతులతో ఎస్‌ఈ ఆనంద్‌సాగర్

మహబూబ్‌నగర్ వ్యవసాయం : నీటి వనరులను ఉపయోగించుకొని పంటల సాగులో ప్రతి రైతు ఆదర్శంగా నిలవాలని నీటి పారుదల శాఖ ఎస్‌ఈ ఆనంద్‌సాగర్ అన్నారు. వాటర్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ రీసెర్స్ సంస్థ ఆధ్వర్యంలో పలువురు రైతులకు సాగునీటి వినియోగంపై పది రోజుల పాటు ఇవ్వనున్న ట్రైనిగ్ టూర్‌ను జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సాగులో విప్లవాత్మక మార్పు తీసుకువస్తుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులతోపాటు నూతన ప్రాజెక్టుల నిర్మాణాలను చేపడుతూ ఈ ప్రాంతానికి సాగునీటి వసతి కల్పించిందన్నారు. గతంలో భూగర్భజలాలు అడుగంటడంతో వ్యవసాయ పొలాలు బీళ్లుగా మారాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో అనతి కాలంలోనే పంట సాగులో విప్లవాత్మక మార్పు వచ్చిందన్నారు. ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలతో రిజర్వాయర్లు, చెరువు, కుంటలను నింపడంతో బోరుబావులలో సైతం కొంత నిలకడగా నీటి వనరులున్నాయన్నారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేందుకు ఈ ప్రాంత రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం ప్రత్యేక శిక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. భారీ, మధ్యతరహా, చిన్న నీటి వనరులున్న ప్రాంతాలలో వివిధ పంటలను సాగు చేసి ఆదర్శంగా నిలిచిన ఉమ్మడి జిల్లాలోని 32 మంది రైతులను ట్రైనింగ్ టూర్‌కు ఎంపిక చేయడం జరిగిందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాలలో తక్కువ నీటి వనరులతో అధికంగా పంటసాగు చేసి ఆశించిన దిగుబడులు పొందే విధానం, డ్రిప్ , స్ప్రింక్లర్స్ పద్ధతి, నూతన వంగడాలు, వివిధ సేంద్రియ ఎరువుల తయారీ, వాడకంతో మంచి ఫలితాలు పొందిన ఆ ప్రాంత రైతుల పొలాలను సందర్శించి పరిశీలించాలని ఆయన సూచించారు. ఈ పది రోజుల కాలంలో ప్రతి క్షణం సాగుపై మెళకువలు తదితర అంశాలపై చర్చించాలన్నారు. గైడ్‌గా వచ్చే అధికారులతో ఎప్పటికప్పుడు వచ్చే ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, డీడీ సురేందర్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు మోహన్‌గౌడ్, అశోక్‌కుమార్, బాలకృష్ణ, శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : డీఎస్‌వో



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్‌వో శారదా ప్రియదర్శిని

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : ప్రజలకు అందజేస్తున్న సబ్సిడీ సరుకుల విషయంలో నిబంధనలు అతిక్రమిస్తే బాధ్యులపై తక్షణమే చర్యలు ఉంటాయని డీఎస్‌వో శారద ప్రియదర్శిని చెప్పారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రేషన్ బియ్యం సరఫరాలో ఎక్కడ ఎలాంటి అవినీతి జరిగినా వెంటనే స్పందించాలని, నిర్లక్ష్యం విధానాలకు పూర్తిగా స్వస్తి పలకాలని ఆదేశించారు. ప్రభుత్వం అందజేస్తున్న బియ్యం లబ్ధిదారులకు నేరుగా చేరాలని తెలిపారు. ప్రతి సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని, ఆయా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. సమావేశంలో డీఎస్‌వో కార్యాలయ డీఎం భిక్షపతి, అధికారులు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న రాంచందర్ నాయక్

మున్సిపల్ కమిషనర్‌గా రాంచందర్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : పాలమూరు మున్సిపల్ కమిషనర్‌గా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి రాంచందర్‌నాయక్ అదనపు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో పూర్వపు కమిషనర్ భూక్యదేవ్‌సింగ్ నుంచి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రొస్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలను అప్పగించారని తెలిపారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పురపాలిక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పూర్వపు కమిషనర్ భూక్యదేవ్‌సింగ్ మాట్లాడుతూ కమిషనర్‌గా దీర్ఘకాలం పాలమూరు పురపాలికకు సేవలు అందించడం తన అదృష్టంగా భావిస్తానని తెలిపారు. పురపాలిక అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మత సామరస్య భావాలు మరింత పెరగాలి

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం : పాలమూరు పట్టణంలో అయ్యప్ప భక్తులకు ముస్లిం సోదరులు అల్పాహార విందును ఏర్పాటు చేసి మత సామరస్య భావాలను ప్రకటించడం అభినందనీయమని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి పట్టణ ప్రధాన కార్యదర్శి సీమ నరేందర్, చింటు గురుస్వామి పేర్కొన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ప్రచార సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం ముస్లిం సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అయ్యప్ప పూజలలో పాల్గొనడంతోపాటు అల్పాహారాన్ని ఏర్పాటు చేసి సరఫరా చేయడం ఎంతో స్ఫూర్తినిస్తుందని తెలిపారు. అయ్యప్ప స్వామి మిత్రుడు వావర్ స్వామి ముస్లింయే అన్న విషయాన్ని గుర్తించి అన్ని మతాలవారు అయ్యప్ప స్వామిని కొలుస్తున్నారని వివరించారు. ఎంతో స్ఫూర్తినిచ్చే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్, అల్పాహార విందును ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సభ్యులు సతీష్‌కుమార్, రమేష్ పీఈటీ, నాగభూషణ్, గోయల్ శ్రీను, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

'భగవద్గీత సార సంగ్రహం' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం : తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన 'భగవద్గీత సార సంగ్రహం' పుస్తకావిష్కరణ బుధవారం జిల్లాకేంద్రంలోని టీటీడీ కల్యాణ మంటపంలో ఘనంగా జరిగింది. టీటీడీ జిల్లా కార్యక్రమ కార్యదర్శి రామాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన పుస్తకావిష్కరణకు పలు ధార్మిక సంస్థల ప్రతినిధులు, ఆయా ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామాచారి మాట్లాడుతూ ఈ పుస్తకంలో 33 శ్లోకాలు ఉన్నాయని, ఈ శ్లోకాలను కంఠస్థం చేసిన విద్యార్థులకు ఫిబ్రవరి 3న జిల్లాకేంద్రంలో జరగనున్న సామూహిక పారాయణ కార్యక్రమంలో పాల్గొనే అవకాశాలను కల్పిస్తామన్నారు. ఈ పుస్తకాలను విద్యార్థులు, ఉపాధ్యాయులకు సరఫరా చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో లుంబిని పాఠశాల డైరెక్టర్ లక్ష్మణ్‌గౌడ్, ధార్మిక మండలి అధ్యక్ష, కార్యదర్శులు ఎత్తెపు కేశవులు, లక్ష్మీనారాయణ, రాములు, కాళిదాస్, పాండురంగం, సత్తయ్య, భీమాచారి, దుప్పల్లి శ్రీరాములు, విజయలక్ష్మి, చంద్రకళారెడ్డి, నిర్మల, శశికళ, యాదమ్మ, జ్యోతి ఉన్నారు.

విద్యా ధ్రువతార..సావిత్రీబాయి ఫూలే

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం : మత మనువాద విష కౌగిలిలో బంధీ అయిన ఈ సమాజానికి అక్షర దీపాలతో వెలుగునిచ్చిన ధ్రువతార సావిత్రీబాయి పూలే అని పలువురు కవులు అభిప్రాయపడ్డారు. బుధవారం టీమాస్ సాహిత్య వేదిక అధ్యక్షుడు చరణ్ అధ్యక్షతన జిల్లాకేంద్రంలోని ఎన్టీర్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కవి సమ్మేళనానికి కవులు పెద్దఎత్తున తరలివచ్చి సావిత్రీబాయి పూలేకు అక్షర నివాళి అర్పించారు. ప్రముఖ సాహితీ వేత్త వల్లభాపురం జనార్దన తన కవితలో అలనాటి పరిస్థితులను అధిగమించి మహిళలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు సావిత్రిబాయి పూలే పడిన తపనకు అక్షర రూపం కల్పించారు. మరో సాహితీ వేత్త ఖాజామైనొద్దీన్ మొదటి పంతులవమ్మ, ఈ జాతి నీకు రుణపడి ఉంటదమ్మా అని కవితను వినిపించి ఆకట్టుకున్నారు. బాదేపల్లి వెంకటయ్య, ప్రముఖ కవయిత్రి, అధ్యాపకురాలు పుష్పలత, జిల్లా కవులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, చంచలరవి, సునీత తదితరులు సావిత్రిబాయి పూలే సేవలను కీర్తిస్తూ తమ కవితలను వినిపించారు. కె.పి. లక్ష్మీనర్సింహ, బోల యాదయ్య తమ కవితలలో సావిత్రిబాయి పూలే స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం కావాలని ఆకాంక్షిస్తూ కవితలను వినిపించి ఆకట్టుకున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న రైతులు

జడ్చర్ల రూరల్ : రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి 24గంటలు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండలంలోని కిష్టారం గ్రామంలో రైతులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టీఆర్‌ఎస్ గ్రామ నాయకుడు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. తెలంగాణ చూడటానికే కరెంటు ఉండదని జోస్యం చెప్పిన సీమాంధ్ర నాయకులకు కనువిప్పు కలిగేల రాష్ట్ర ప్రభుత్వం 24గంటల పాటు వ్యవసాయానికి ఉచిత కరెంటు అందిస్తున్నారన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు వార్డుమెంబర్ శ్రీశైలం, గ్రామాధ్యక్షుడు యాదయ్య, రైతు సంఘం అధ్యక్షుడు బన్సిలాల్,శివ,సుక్కయ్య,బాలయ్య, యాదయ్య,బండ యాదయ్య,చెన్నయ్య, వెంకటయ్యలు పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయండి



సీఈవోకు శుభాకాంక్షలు తెలుపుతున్న పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగులు

మహబూబ్‌నగర్ రూరల్ : జిల్లా పరిషత్ కార్యాలయ పరిధిలో పెండింగ్ పనులను త్వరితగితన పూర్తిచేయాలని జడ్పీ సీఈవో కొమురయ్య సూచించారు. బుధవారం తన కార్యాలయంలో పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, జడ్పీ సూపరింటెండెంట్లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పెండింగ్ పనులపై దృష్టి సారించాలన్నారు. స్పందించని అధికారుల వివరాలు తనకు అందించాలన్నారు. అన్ని సెక్షన్ల అధికారులు విధులకు సకాలంలో హాజరు కావాలన్నారు. జిల్లాపరిషత్ సీఈవోను జిల్లా నాలుగవ తరగతి ఉద్యోగసంఘం నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహ్మద్‌షబ్బీర్, శ్రీహరి, దస్తగిరి జిలాని, సూపరింటెండ్‌ట్లు కరుణశ్రీ, కె.కరుణశ్రీ, వేదవతి, బాల్‌రెడ్డి, ఉద్యోగులు సత్తయ్య, ఎం. యదయ్య గౌడ్, హరిష్‌రెడ్డి , నాల్గొ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు శేఖర్, రాములు, సుల్తాన్, గోపాల్, జాహంగీర్, పద్మ, సాయిలమ్మ, హఫీజ్, జ్ఞానేశ్వర్, భూపాలా చారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : కాశికాపుడే కమ్యూనిటీ భవనం నిర్మించేందుకు రూ. 10లక్షలు మంజూరు చేసినందుకుఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు కాశికాపుడే సంఘం నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ స్వగృహంలో ఎమ్మెల్యేను కలిసి శాలువా, పూలబోకేతో సన్మానించారు. అనంతరం నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో కౌలాష్, వేణు గోపాల్, భాస్కర్, శ్రీహరి, సత్యనారాయణ, నందు, రఘు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కాశికాపుడే సంఘం నేతలు

ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ



శుభాకాంక్షలు తెలియజేస్తున్న మనోహర్‌రెడ్డి


మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం సందర్భంగా మహబూబ్‌నగర ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పలు సంఘాల నేతలు నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేశారు. బుధవారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ స్వగృహంలో కలిసి నూతన సంవత్సరంలో మరింత పాలమూరు నియోజకవర్గంను మరింత అభివృద్ధి దిశగా తీసుకుపోవాలని.అభివృద్ధికి అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.

5న టీమాస్ ఫోరం సమావేశం

నారాయణపేట రూరల్ : ఈనెల 5వ తేదిన పేట పట్టణంలో పోలేపల్లి ఫంక్షన్ హాల్లో ఉదయం 11గంటలకు టీమాస్ ఫోరం సమావేశం నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బాల్‌రాం తెలిపారు. ఈ సమావేశానికి మండల, పట్టణ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన తెలిపారు.

నేటి నుంచి కర్కులమ్మ జాతర

నారాయణపేట రూరల్ : మండలంలోని బొమ్మన్‌పాడ్ గ్రామంలోని కర్కులమ్మ జాతర ఉత్సవాలు గురువారం నుంచి మూడు రోజుల పాటు జరుగనున్నాయి. జాతర సందర్భంగా గురువారం జల్దిబిందే కార్యక్రమం, శుక్రవారం బోనాల ఉత్సవం, శనివారం రెట్టపట్ల కార్యక్రమం, అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

ధన్వాడ : ధన్వాడ మండలం కొండాపూర్ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈవో సంగీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యంను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని ప్రభుత్వ అవకాశలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఈఓ వెంబడి సీఆర్పీ వెంకట్రాములు, ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణలు పాల్గొన్నారు.

క్రీడా మంత్రి పద్మారావును కలిసిన డీవైఎస్‌వో సత్యవాణి

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ : తెలంగాణ రాష్ట్ర కోచ్ అసోసియేషన్ అధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ డీవైఎస్‌వో సత్యవాణి బుధవారం రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి పద్మారావును కలిసి నూతన సంవత్సర గ్రీటింగ్‌లు అందజేశారు. మంత్రితో పాటు ఎండీ వినకర్‌బాబు, బుర్ర వేంకటేశం,శోభ,రవీందర్‌రెడ్డి,ముజిబ్ తదితరులు కలిసినట్లు తెలిపారు.



గ్రీటింగ్ అందజేస్తున్న డీవైఎస్‌వో సత్యవాణి



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి

మరికల్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి సూచించారు. బుధవారం బాలుర ఉన్నత పాఠశాలలో మండల ఎస్ఎంసీ, ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో నాణ్యతకు రాజీ పడకుండా అందించాలని అన్నారు. అలాగే మండల పరిధిలోని పాఠశాలల్లో నెల కొన్న సమస్యలపై పాఠశాల కమిటీ చైర్మన్‌లను అడిగి తెలుసుకున్నారు. కొన్ని పాఠశాలల్లో వంటగదులు లేవని వారు ఎంఈవో దృష్టికి తెచ్చారు. బడి బయటి పిల్లలను ఖచ్చితంగా బడిలో చేర్పించాలని అన్నారు. బియ్యం పురుగులు వస్తున్నాయని కొంత మంది ఎంఈవో దృష్టికి తీసుకురాగా వాటిని తిరిగి పంపిస్తామని తెలిపారు. పాఠశాలల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంలు అబ్దుల్‌రబ్, క్రిష్ణయ్య, అపర్ణ, ఆర్‌పీ సదన్‌రావు, సీఆర్‌పీ శివ ప్రసాద్, బాల్‌లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ మార్కెట్‌కు..
కందుల జోరు

- ఒకే రోజు 1200 క్వింటాళ్లకు పైగా కొనుగోలు


కొనుగోలు కేంద్రం వద్ద బారులు తీరిన వాహనాలు

మక్తల్, నమస్తేతెలంగాణ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రానికి బుధవారం కందులు భారీ ఎత్తున రావడంతో మార్కెట్ యార్డు కందులతో కళకళ లాడింది. రైతులు కంది ధాన్యాన్ని ట్రాక్టర్లు, ఆటోలలో పెద్ద ఎత్తున తీసుకురావ డంతో ఆ ప్రాంతమంతా కందుల వాహనాలతో నిండి పోయింది. కేంద్రంలో కందులను విక్ర యించడానికి రైతులు మంగళవారం సాయంత్రం నుంచే ధాన్యంతో రావడంతో తూకాలు వేయడానికి కష్టంగా మారింది. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన కొనుగోళ్లు రాత్రి 10:30 గంటల వరకు కొనసాగాయి. ఒకే రోజే 1200 క్వింటా ళ్లకు పైగా కొనుగోలు చేసినట్లు హాక అధికారులు పేర్కొ న్నారు. కందులు విక్రయించుకునేందుకు రైతన్నలకు ముందస్తుగా టోకెన్లను జారీ చేయడంతో నెంబర్ల ప్రకారం తమ ధాన్యాన్ని విక్రయించుకుని పోవాలనే ఉద్దేశంతో తమ వరుస కోసం వేచి చూడక తప్పలేదు. ప్రభుత్వం క్వింటాళుకు రూ.5250 మద్దతు ధర కల్పించి, బొనస్‌గా క్వింటాలుకు రూ.200 చెల్లిస్తుండ డంతో కొనుగోలు కేంద్రానికి బారులు తీరుతున్నారు. రికార్డు స్థాయిలో ధాన్యం వస్తుండడంతో హాక, మార్కెట్ కార్యాలయ సిబ్బంది రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రైతులకు, ధాన్యాన్ని క్రమ పద్ధతిలో తుకాలు చేస్తుండడంతో రైతులు ఆనందోత్సవంతో తమ ధాన్యాన్ని విక్రయించుకుని వెనుదిరుగుతున్నారు. కొను గోలు కేంద్రం ప్రారంభమైనప్పటి నుంచి గత శనివారం వరకు 5500 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేసినట్లు హాక అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ధాన్యం తీసు కువచ్చే రైతులు పట్టా పాసుపుస్తకంతో పాటు ఆధార్‌కార్డు ఒకే సారి వర్తింపజేస్తుంద్నరు. తొలి రోజు ధాన్యాన్ని విక్రయించి అదే ఆధార్‌కార్డుపై మళ్లీ విక్రయించేందుకు ప్రయత్నిస్తే బిల్ పరిగణలోకి రాదని అన్నారు. రైతులు ఒకే రోజు 25 క్వింటాళ్లకు మించి కొనుగోలు కేంద్రంలో విక్రయించరాదని సూచించారు. రైతులు బ్యాంకు ఖాతాలో అప్పులు ఉన్నట్లయితే ప్రభుత్వం కందులకు చెల్లించే డబ్బులు రైతు ఖాతాలో జమచేయడం జరుగు తుందని, జమ చేసిన డబ్బుల్లో బ్యాంకు అధికారులు రైతుకు ఉన్న అప్పును తీసుకోవడం జరుగుతుందని కావున రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.


కందులను తూకం వేస్తున్న దృశ్యం

తగ్గిన ఉల్లి ధరలు

- గరిష్ఠం క్వింటాల్‌కు రూ.3300, కనిష్ఠంగా రూ. 2500

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం జరిగిన ఉల్లిపాయల వేలంలో వ్యాపారస్తులు టెండర్లు నిర్వహించగా గత వారం కంటే ఈ వారం ఉల్లి ధరలు గరిష్ఠంగా తగ్గాయి. గతవారం క్వింటాల్‌కు రూ.4010 ఉండగా, ఈ వారం గరిష్ఠంగా క్వింటాల్‌కు రూ. 3300, కనిష్ఠంగా రూ.2500 ధర పలికింది. బుధవారం మార్కెట్‌లో ఉల్లిను విక్రయించేందుకు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు మార్కెట్‌కు 800 బస్తాల ఉల్లిని విక్ర యించేందుకు తీసుకురాగా, అధికారులు, వ్యాపారస్తులు టెండర్లు నిర్వహిం చారు. మార్కెట్‌లో గత రెండు వారాల నుంచి ఉల్లి ధరలు తగ్గుతుండటంతో కొనుగోలుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


ఉల్లికు టెండర్ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రేమ పేరుతో మోసం చేస్తారు జాగ్రత్త..!

- జోగినీ వ్యవస్థ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ హాజమ్మ

ధన్వాడ: బాలికలు సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని గమనించా లని, ప్రేమ పేరుతో మోసపోవద్దని జోగినీ వ్యవస్థ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ హాజమ్మ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం న్యా య విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో న్యాయవాదులతో పాటుగా హాజమ్మ మాట్లాడుతూ బాలికలను ప్రేమ పేరుతో మోసం చేసి వారిని పెళ్లి చేసుకున్న తర్వాత విదేశాలకు తరలిస్తున్నారని, ఈ విషయాన్ని బాలికలు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరూ కూడ చెడు వైపు ప్రయాణించవద్దన్నారు. పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులకు పేరు తీసు కురావల్సిన అవసరం ఉందన్నారు. బాల్యవివాహాలు ఎవరూ చేసుకోవద్దన్నారు. మంచిగా చదువుకుని ముందుకుపోవాల్సిన అవసరం మీ పైనే ఉందన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు సతీష్‌గౌడ్, లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, చంద్రయ్యలు పాల్గొన్నారు.

హాజమ్మకు సన్మానం

హాజమ్మను విద్యార్థినీలు, టీఆర్‌ఎస్ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు చంద్ర య్యలు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. దళితరత్న, సాహిత్య రత్న అవార్డును అందుకోవడంపై హర్షిస్తూ హాజమ్మను సన్మానించారు.


సమావేశంలో మాట్లాడుతున్న హాజమ్మ

మహనీయుల చరిత్రను..
మరింత గుర్తు చేసుకోవాలి

- విద్యార్థులు సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి కృషి చేయాలి
- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు యూనివర్సిటీ: పాలమూరు విశ్వ విద్యా లయ విద్యార్థులు సావిత్రీబాయి పూలే జయంతి వేడు కలను యూనివర్సిటీ క్యాంపస్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రజాకవి గద్దర్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ హాజరై మాట్లా డారు. మహనీయుల చరిత్రను మరింత గుర్తు చేసుకునే విధంగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రంలో విద్యార్థులు సమాజంలోని రుగ్మతలను రూపు మాపడానికి కుల వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అం బేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని, రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని సమాజంలోని ప్రతి వ్యక్తి తమ పరిసరాలను, వ్యక్తులకు తగిన సహాయం అందించాలని అన్నారు. దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి పూలే మహిళల చదువుల పట్ల ఆనాడే పోరాటం చేసిం దని ఆమె త్యాగాలను జీవితం ఉన్నంత వ రకు గుర్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచి ంచారు. పాలమూరు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజారత్నం మాట్లా డుతూ విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తెలం గాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాబోయే బడ్జెట్‌లో యూనివర్సిటీలో విద్యా ర్థులకు స్టడీ సెంటర్‌ను ఏర్పాటుచేసి అంబే ద్కర్ కళాభవన్‌ను కూడా నిర్మిస్తామని అం దులో మహనీయుల చరిత్రను తెలిసేలా అ న్ని సౌకర్యాలను విద్యార్థులకు కల్పిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, టీఆర్ ఎస్ నాయకులు బెక్కెం జనార్దన్, మైనార్టీ నాయకులు ఇంతియాజ్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పాండురం గారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కుమారస్వామి, ఎస్సీ వెల్ఫేర్ వినోద్, బీసీ వెల్ఫేర్ సంఘం నాయకులు ప్రభా కర్, యూనివర్సిటీ ప్రొఫెసర్లు గిరిజ, వనజ, శాతవాహన యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సుజాత, టీఆర్ఎస్‌వీ నాయకులు సుదీప్‌రెడ్డి, విద్యార్థి నాయకులు మున్నూరు రవి, వివిధ సంఘాల విద్యార్థి నాయకులు పృథ్వీరాజ్, రాము, ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

భూత్పూర్: మండలంలోని హస్నాపూర్ గ్రామ ంలో జరుగుతున్న శీతాకాలపు ఎన్ఎస్ఎస్ శిబి రాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంవీఎస్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యాదగిరి కోరారు. బుధవారం శిబిరం ప్రారంభో త్సవాన్ని పురస్కరించుకుని సర్పంచ్ కొండయ్య అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూని ట్-1 బృందం ఇక్కడకు వచ్చింది. ఇందులో 50 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిచేత గ్రామంలో ఏ సమస్యనైనా, ఏ పనినైనా చేయించుకోవచ్చని అన్నారు. గ్రామస్తులు పనులను గుర్తించి ఈ శిబి రంలో పర్కించుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతయ్య, వార్డు సభ్యుడు జగన్, ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్‌కు మార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాలెంట్‌టెస్ట్

నారాయణపేట టౌన్: పట్టణంలో గల ఎస్‌వీ ఎస్ కళాశాలలో బుధవారం 10వ తరగతి విద్యా ర్థులకు ట్యాలెంట్‌టెస్ట్ నిర్వహించారు. ఎంఈవో రాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. పోటీ పరీక్షలు రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఎంతగానో ఉపయోగప డుతాయని ఎంఈవో పేర్కొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి: ఎమ్మెల్యే


విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం

ఊట్కూర్ : మండలకేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు మధ్యాహ్నం వేళ వండిన భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు రోజు వారిగా అందిస్తున్న ఆహారం వివరాల గురించి వంట మనుషులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రత్యే కించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత చదు వుతో పాటు నాణ్యవంతమైన పోషకవిలువతో కూడిన భోజనం వడ్డించేందుకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోం దన్నారు. విద్యార్థులకు వారాల వారిగా మెనూ ప్రకారం వడ్డించాలని ప్రిన్సిపాల్ జానకిని ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయుల హాజరు, మెనూ పట్టికలను తనిఖీ చేశారు. అనంతరం మేనేజ్‌మెంట్ కమిటీ విద్యా ర్థులతో అర గంటపాటు ముచ్చటించిన ఎమ్మెల్యే పాఠశాలలో విద్యార్థులు క్రీడలు, పలు సాంస్కృ తిక కార్యక్రమాల్లో సాధించిన విజయాలను అడిగి తెలుసుకుని అభినందించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీడీవో రవికుమార్, ఎంఈవో వెంకటయ్య ఉన్నారు.

అధికారులతో సమీక్ష

చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, లోలె వల్ కెనాల్ పనులను బుధవారం సంగంబండ పునరావాస గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. తహ సీల్దార్ ఓం ప్రకాష్, సీఐ వెంకటేష్‌లు సంఘటన స్థలానికి చేరుకుని నిర్వాసితులకు నచ్చజెప్పేందుకు ప్రయ త్నించారు. ఈ సంఘటన పై ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి రాత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పునరా వాస గ్రామంలో నిర్వాసితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. నిర్వాసితు లందరికి ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేయా లని తహశీల్దార్‌కు సూచించారు. దేవాలయ నిర్మాణానికి నిధులు, శ్మశాన వాటిక ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్వాసిత ప్రజలకు న్యాయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో సిఐ వెంకటేష్, ఎస్ఐ అండే వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులను ప్రారంభించండి

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభించాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మీ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పనులను గుర్తించి ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. ఏ కూలీ కూడా పని కల్పించలేదని ఫిర్యాదు చేయకుండా, అడిగిన ప్రతి కూలీకు పని కల్పించాలన్నారు. అదేవిధంగా పని చేసే ప్రదేశంలో బోర్డుపై ఉపాధి ద్వారా వచ్చిన నిధులు, పని చేసిన ప్రదేశం తదితర వివరాలు క్లుప్తంగా రాసి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భారతి, ఈసీ జైపాల్, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మి, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల తరబడి భూ సమస్యలకు పరిష్కారం

భూత్పూర్: భూ రికార్డుల ప్రక్షాళన ద్వారా ఏళ్ల తరబడి నానుతున్న సమస్యలు ఓ కొలికి వచ్చి పరిష్కరింపబడుతున్నాయని మండల తహసీల్దార్ జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని వెల్కిచర్ల గ్రామంలో రెవెన్యూ గ్రామస భను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఇనాం భూములు, విరాసత్ లుకు సంబంధించి సమస్యగా ఉన్న భూముల వివరాలను తీసుకొని వంశవృక్షం వేసి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. దాదాపు 40ఏళ్ల కిందటి సమ స్యలకు పరిష్కారం కల్పించారు. అదేవిధంగా రైతులకు పొలాలకు విషయంలో క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు హన్మంతు, అంజయ్య, వీఆర్ఏ మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

- రైతుల మేలు కోరే విధంగా సంస్కరణలు
- పండిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తాం..
- మార్కెటింగ్ శాఖకు వన్నె తెచ్చిన హరీశ్‌రావు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి
- మంత్రి సమక్షంలో టీఆర్‌ఎస్‌లోకి 270 మంది



మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల,నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో మార్కెటింగ్ శాఖకు మహర్దశ కలిగిందని, ఈ-నామ్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మంత్రి డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి అన్నారు. బాదేపల్లి పట్టణంలో వ్యసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యాలయాలను బుధవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో ఈ నామ్ సేవలు రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్,మంత్రి హరీశ్‌రావుదేనన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వ హయా ంలో మార్కెటింగ్ శాఖ పూర్తిగా నిర్వీర్యంగా ఉండేదని, సంబంధిత శాఖకు ప్రత్యేకించి మంత్రిత్వ శాఖ ఉంటుందన్న విషయం రాష్ట్రంలోని రైతులకెవ్వరికీ తెలియని పరిస్థితి నెలకొని ఉండేదని తెలిపారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన హరీశ్‌రావు మార్కెటింగ్ శాఖలో సమూల మార్పులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయాల వద్ద రైతులకు రూ.5కు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యలు కల్పించారన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో రెండు లేక వేర్వేరు ప్రాంతాల్లో కందులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో జిల్లాకు ఒకటి, రెండు చోట్ల మాత్రమే కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధానం అమలులో ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వం గతానికి భిన్నంగా కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఏటా ఎకరానికి రూ.8 వేలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయానికి 24 గంటలు నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తామన్నారు.

జిల్లాకు రెండు గురుకులాలు

రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా గుర్తింపున్న పాలమూరు జిల్లాకు ప్రభుత్వం రెండు గురుకుల కళాశాలలు మంజూరు చేస్తుందన్నారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తాయన్నారు. జిల్లా అభివృద్ధిలో సీఎం కేసీఆర్ అనుసరిస్తున్న విధానాలకు కాంగ్రెస్, టీడీపీలకు చెందిన కార్యకర్తలు అనేక మంది ఆకర్షితులు అవుతున్నారన్నారు. గత నెలలో మిడ్జిల్ మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ సభకు జనాధరణ తక్కువైనప్పటికీ ,పార్టీలో చేరికల విషయమై ఆ పార్టీ నేతలు అష్ట కష్టాలు పడ్డారని ఎద్దేవా చేశారు. పార్టీలో చేరికల విషయమై అనేక మంది పెద్ద తలకాయలు ఫోన్లలో రాయబారాలు చేశారని, అయ్యినప్పటికీ తమ పార్టీ నుంచి ఒక్కరు కూడా కాంగ్రెస్‌లో చేరిన దాఖలాలు లేవన్నారు. ఒకరిద్దరు ఏ పార్టీకి సంబంధం లేని యువకులు మినహాయిస్తే, టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు కాలేదన్నారు.

డిపాజిట్ల గల్లంతు ఖాయం

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. ఇటీవలనే పలువురు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతలు తమకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కనీసం 70 సీట్లు తక్కువ కాకుండా సాధించనున్నట్లు ఆ పార్టీ నేతలు దీమాగా చెప్పుకోవడం హస్యాస్పదంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనుసరిస్తున్న విధానాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ముందు కాంగ్రెస్ అభ్యర్థులు డమ్మీలు కాక తప్పదని అన్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ సింగిల్ డిజిట్‌కే పరిమితం కావలసి వస్తుందని తెలిపారు. 70 స్థానాలు కాదూకదా కనీసం 7 స్థానాలు కూడా గెలుచుకోలేని స్థితిలో కాంగ్రెస్ కొట్టుమిట్టాడుతుందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ జెండా, ఎజెండాను సైతం చీకొట్టడం ఖాయమని అన్నారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి వ్యవసాయానికి 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయడం కేసీఆర్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.

చేరికల జోరు

నియోజకవర్గంలోని రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్ మండలాలకు చెందిన అనేక మంది కాంగ్రెస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధికార టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బాలానగర్ మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ చంద్రయ్యతో పాటు సుమారు 70 మంది కార్యకర్తలు అధికార టీఆర్‌ఎస్‌లో చేరగా, కుచ్చరకల్, ఖానాపూర్ గ్రామాలకు సంబంధించి సుమారు 130 పైచిలుకు కార్యకర్తలు మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఇదికాక మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డితో పాటు వెలుగొమ్ముల, అయ్యవారిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు టీఆర్‌ఎస్‌లో చేరారు.

మీనాంబరం అభివృద్ధికి నిధులు

జడ్చర్ల మండలం అల్వాన్‌పల్లి గ్రామ పంచాయతీలోని కుర్వగడ్డపల్లి శివారులోని స్పర్శవేదీశ్వర దేవాలయం అభివృద్ధికి త్వరలోనే ప్రత్యేకించి నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. స్థానిక ఆలయ కమిటీ చైర్మన్ బోడ గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సుమారు రూ.10 లక్షలతో చేపట్టనున్న ఆలయ రహదారి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ మీనాంబరం ఆలయం అభివృద్ధికి దేవాదాయ శాఖ నుంచి సుమారు రూ.50 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మన్యం శోభా గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీశంకర్ నాయక్, జడ్పీటీసీ జయప్రద, మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, బాదేపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ మార్వడగా రమేష్‌రెడ్డి, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్, సింగిల్‌విండో చైర్మన్ బాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోడ్గల్ యాదయ్య, భీంరాజ్, స్థానిక నాయకులు బాల్‌రెడ్డి ,శ్రీకాంత్, హఫీజ్, బోడ గోపాల్ ముదిరాజ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తపస్ ఉపాధ్యాయ సంఘంతో పాటు నాయీబ్రాహ్మణ, పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ముద్రించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీ.లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. అంతకు ముందు సావిత్రి భాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

తెలంగాణ అభివృద్ధికి విద్య, వైద్య రంగాలే కీలకం

రాజాపూర్ : రాష్ట్రంలో పేదల విద్యకు, వైద్యానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని కుచ్చర్‌కల్ గ్రామంలో కస్తూర్బా పాఠశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి లక్ష్మారెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం సావిత్రిబాయ్‌పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళి అర్పించారు. విద్యార్థినులకు ఆరోగ్యం పరిశుభ్రత కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం వచ్చాక చిన్నారులకు సన్న బువ్వతో పాటు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందివ్వడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వ దవాఖానలంటే ప్రజలు భయపడే వారని కానీ నేడు ప్రభుత్వ దవాఖానలలో వైద్యం చేసుకునే వారి సంఖ్య పెరిగిందన్నారు. ఆడపిల్ల పుడితే భారంగా భావించే వారని కాని ప్రభుత్వ దవాఖానలో ఆడపిల్ల పుడితే కేసీఆర్ కిట్టుతో పాటు రూ.13వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎస్సీ, బీసీ భవనాల కోసం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యమ్మ, జడ్పీటీసీ పట్ల ప్రభాకర్‌రెడ్డి, డీఈవో సోమిరెడ్డి, ఎంఈవో శ్రీనాథ్ శర్మ, మాజీ ఎంపీపీ నర్సింహులు, సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ సుగుణ, టీఆర్‌ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వాల్యానాయక్, శ్రీశైలం యాదవ్, సత్యయ్య, కృష్ణయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



రాజాపూర్‌లో సావిత్రీ భాయి పూలే జయంతిలో పాల్గొన్న మంత్రి లక్ష్మారెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మిడ్జిల్‌లో టీఆర్‌ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

మిడ్జిల్: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తూ నిధుల కేటాయింపునకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి చర్లకోర్ల లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరధిలోని అయ్యవారిపల్లి, వెలగొమ్ముల గ్రామాల్లో జరిగిన పార్టీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అయ్యవారిపల్లి గ్రామంలో సావిత్రిభాయ్ పూలే జయంతి వేడుకలలో మంత్రి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 60 ఏళ్ల సీమాంధ్ర పాలకుల నుంచి విముక్తి కలిగిన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కార్యదీక్ష, పట్టుదలతో అని రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని కులాలు, మతాలకు నిధుల కేటాయింపు, విద్య, ఉద్యోగ రంగాల్లో ఉపాధి అవకాశాలను మెరుగు పర్చి బంగారు తెలంగాణ వైపు ముందుకు సాగుతున్నారన్నారు. నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నా అభివృద్ధిని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఎన్ని కుయుక్తులు, కుట్రలు పన్నినా టీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందని అన్నారు. వెలిగోమ్ముల గ్రామ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి రూ.50 లక్షలు మంజూరు చేయించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అయ్యవారిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయలను కల్పించాలని విద్యార్థులు వినతిపత్రం అందజేయగా మంత్రి సానుకూలంగా స్పందించి అభివృద్ధికి అండగా నిలుస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మంత్రి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ దీపాగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ హైమావతి బాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిరినాయక్, వైస్ ఎంపీపీ సుదర్శన్, నాయకులు గోపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఎల్లయ్య యాదవ్, శ్రీధర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, జంగిరెడ్డి, సరోజనమ్మ, నిర్మలమ్మ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

నవాబ్‌పేట: విద్యార్థినులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఈవో సోమిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో తిరిగి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీచర్ల పనితీరుపై ఆరా తీశారు. ఈ క్రమంలోనే డీఈవో సోమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్ కాకుండా ఒక్కొక్క విషయ పరిజ్ఞానంపై ఆరా తీయాలన్నారు. కలెక్టర్ రొనాల్డ్‌రోస్ విద్యార్థినుల్లో మ్యాథమెటిక్స్‌ను బాగా డెవలప్ చేయాలనే లక్ష్యంతో జిల్లాకు రూ.15లక్షలు మంజూరు చేసి వేదిక్ మ్యాథ్స్ అనే పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేజీబీవీ పాఠశాలల్లో 10వ తరగతి చదవుతున్న విద్యార్థినులు పబ్లిక్ పరీక్షల్లో 10బై10 జీపీఏ సాధిస్తే అట్టి విద్యార్థినులకు రూ.50వేల నగదు పారితోషికం ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఈవో వెంట నోడల్ అధికారులు వెంకట్‌నర్సయ్యయాదవ్, రజాక్, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మీ, తదితరులు ఉన్నారు.

డీఈవోతో దళిత సంఘాల నాయకుల వాగ్వివాదం

కేజీబీవీని తనిఖీ చేసేందుకు వచ్చిన డీఈవో సోమిరెడ్డితో మండలంలోని దళిత సంఘాల నాయకులు వాగ్వివాదానికి దిగారు. ఎంఈవో అనంతప్పను అకారణంగా సస్పెండ్ చేయడం చేయడం జరిగిందని వారన్నారు. ఒక దళిత అధికారిని కక్ష్య పూరితంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు.

7న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

మూసాపేట: మండలంలోని వేముల గ్రామంలో హిందూ ఫ్రెండ్స్ అసోషియోషన్ ఆధ్వర్యంలో 7వ తేది నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సభ్యులు దాసరిశ్రీహరి, అచ్చుత్‌రెడ్డి, శేఖర్, చెన్నకేశవులు, ప్రవీణ్, శివరాములు, ఆంజనేయులు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. క్రికెట్ పోటీలపై ఆసక్తి ఉన్న జట్టు సభ్యులు ముందస్తుగానే రూ. 500లు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.10,016, రెండవ బహుమతిగా రూ.5016 నగదుతో పాటు కప్పు, షీల్డ్ బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు. మిగతా వివరాల కోసం 9640456288, 9948612073 లకు సంప్రదించాలని వారు కోరారు.

నేడు గ్రామసభ

మూసాపేట: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద గురువారం గ్రామసభ నిర్వహించనున్నట్లు సర్పంచ్ భాస్కర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి పాండు రంగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

అడ్డాకుల: మండల కేంద్రంలో బుధవారం గ్రామ జ్యోతి కమిటీలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రీసోర్స్ పర్సన్, లోక్ అదాలత్ సభ్యురాలు నాగలక్ష్మి కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలలో అవగాహన రాహిత్యంతో మరుగుదొడ్లు నిర్మించుకోలేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ అక్టోబర్ 2వతేదీ 2019 వరకు మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని సూచించారు. అడ్డాకుల గ్రామంలో మరుగుదొడ్లు లేని 369 ఇండ్లను గుర్తించామని, అందులో ప్రస్తుతం 65మంది నిర్మించుకున్నారని వారికి డబ్బులు ఇవ్వటం జరిగిందని పంచాయతీ కార్యదర్శి జయవర్ధన్ రెడ్డి వివరించారు. మరుగుదొడ్లు నిర్మించుకుని వాటిని వాడకుండా ఆరుబయట మల మూత్ర విసర్జన చేసినట్లయితే వారికి పింఛన్, రేషన్ సరుకులను ఆపేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘు, ఉప సర్పంచ్ భీమన్న యాదవ్, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఆవుల సుజాత, తిరుపతి రెడ్డి, ఎరుకలి సాయన్న, వెంకటయ్య గౌడ్, వార్డు సభ్యులు, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

అందుబాటులో టార్పాలిన్లు

చిన్నచింతకుంట: మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో టార్పాలిన్లు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయాధికారి రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్, ఫొటో అందుబాటులో ఉన్న బ్యాంకులో రూ.1250 డీడీ తీసి వ్యవసాయ కార్యాలయంలో సంప్రదిస్తే టార్పాలిన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

రెండు టిప్పర్లు, జేసీబీపై కేసు నమోదు

భూత్పూర్: మండలంలోని అమిస్తాపూర్ గ్రామంలో ఫిల్టర్ ఇసుక నిమిత్తమై అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను, ఒక జేసీబీని పోలీసులు పట్టుకుని మండల తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. ఇంతియాజ్,రాజశేఖర్,కెంద్యాల తిమ్మప్ప, పట్నంకృష్ణయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.



పోలీసులకు పట్టుబడ్డ టిప్పర్లు, జేసీబీ

గుట్కా ప్యాకెట్ల పట్టివేత



గుట్కా, పాన్‌మసాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఊట్కూర్ : నిషేధిత గుట్కా, పాన్ మసాల ప్యాకెట్లను విక్రయిస్తుండగా ఎస్‌ఐ నర్సయ్య ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి సరిహద్దు గ్రామమైన కర్ణాటక రాష్ట్రం సంక్లాపురం గ్రామానికి చెందిన రంజిత్‌కుమార్‌శెట్టి బుధవారం ఉదయం నిషేధిత గుట్కా, పాన్‌మసాల ప్యాకెట్లను ద్విచక్రవాహనంపై తెచ్చి స్థానిక కిరాణం, జనరల్ స్టోర్‌లకు విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ క్రమంలో యజమానితో సహా పట్టు బడిన గుట్కా, పాన్ మసాలాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన గుట్కా విలువ రూ.5 వేలు ఉంటుందని ఎస్‌ఐ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆహార కల్తీ నిరోదక శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయారు. అనంతరం పట్టణంలోని పలు కిరాణా షాపులు, జనరల్ స్టోర్లపై పోలీసులు దాడులు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యాలకు హానికరమైన గుట్కా, పాన్ మసాలాలను విక్రయిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు గోపాల్‌రెడ్డి, ఎల్లప్ప, కానిస్టేబుళ్లు, మహేష్, నర్సింహా పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

నారాయణపేట రూరల్: మండల పరిధిలోని అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వివాహిత పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ మధుసూదన్‌గౌడ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హన్వాడ మండలానికి చెందిన పెంటయ్య, లక్ష్మమ్మల కూతురు అంజమ్మను పేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గవినోళ్ళ భగవంతుకు పదహైదేళ్ల క్రితం వివాహం చేశారు. కొన్నేళ్ల పాటు వారి సంసారం సాఫీగానే సాగింది. ఈ క్రమంలో భగవంతు అదే గ్రామానికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తన భార్య అంజమ్మను మానసికంగా, శారీరకంగా హింసించసాగాడు. ఈ విషయంపై పలుమార్లు అంజమ్మ తల్లి, సోదరుడు నచ్చచెప్పినప్పటికి వినలేదు. మంగళవారం రాత్రి అంజమ్మ పురుగుల మందు తాగగా, ఈ విషయాన్ని భగవంతు, అంజమ్మ సోదరుడు చెన్నయ్యకు తెలియజేశాడు. చికిత్స నిమిత్తం ఏరియా దవాఖానకు తీసుకురాగ, మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. ఈ సంఘటనపై అంజమ్మ తల్లి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు భగవంతు, అదే గ్రామానికి చెందిన మరో మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.



మృతి చెందిన అంజమ్మ

పాఠశాలల అభివృద్ధికి చేస్తున్న..

సహకారం మరువలేనిది



పాఠశాల అభివృద్ధికి చెక్కులను అందిస్తున్న బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

నర్వ: మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వాటి బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఎంతో సేవలు, సహకారం అందిస్తూన్న సర్పంచ్ బంగ్లా స్వాతి లక్ష్మీకాంత్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డిల సహకారం మరువలేనిదని ఎంఈవో బాల్‌రాజ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకుని మండలంలోని సీపూర్ ప్రాథమిక పాఠశాలలో రూ.75వేలతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పాఠశాలకు మైక్‌సెట్, డ్యూయల్ డెస్క్ లు, వాటర్ ట్యాంక్, మోటారు, ట్యాబ్ ఫిట్టింగ్‌లను అందజేశారు. అదేవిధంగా కల్వాల ప్రాథమిక పాఠశాలలో మైక్‌సెట్, డ్యూయల్ డెస్క్, వాటర్ ట్యాంక్, మోటర్, ట్యాబ్ ఫీట్టింగ్ లకు రూ.51 వేలతో వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అనేక లక్షల వ్యయాలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షిస్తూ, పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు చేయూతనిస్తూండటం చాలా మంచిదన్నారు. ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని సేవా చేస్తూ, కొంత మేలు చేయ డం వలన జీవితం ఆనందంగా ఉంటుందని అన్నా రు. లక్ష్మీకాంత్‌రెడ్డి సేవాలు మారువలేనివని వారు గుర్తు చేశారు. అనంతరం సావిత్రీబాయి చిత్రాపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కుర్మారెడ్డి, ప్రమీల, హెచ్‌ఎంలు ఉస్మాన్, ప్రసన్నకుమారి, జీహెచ్‌ఎంలు విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఆడమ్స్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వెంకటేష్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు మల్లేష్, విక్టర్, రాజు, గ్రామస్తులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.

మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. వ్యాపార లావాదేవీలకు అనుకూలం కాదు.

కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణంచేసే అవకాశ ముంటుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్‌అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అనుకోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యులనుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడులనుంచిఅనుకోనిలాభంవస్తుంది.

తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్నపనులుపూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదేశీ యానానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

వృశ్చికం: ప్రయాణంచేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యాల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్రలేమి కార ణంగా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగాఉంటుంది. మి త్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.

ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్య పూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవసరమైన చిక్కుల్లోఇరుక్కునే అవకాశముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పోతాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.

కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలుఉంటాయి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మతకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామికి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుంటుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

మైనార్టీల సంక్షేమానికి కృషి



ఇమాం, మోజన్‌లకు గౌరవ వేతన చెక్కులను అందిస్తున్న డిప్యూటీ సీఎం, మంత్రి, ఎమ్మెల్సీ

- నిజాం కాలంలో లేని పథకాలను సైతం అమలు..
- భాషాభివృద్ధికి ప్రత్యేక ఉర్దూ రెసిడెన్షియల్ పాఠశాలలు..
- కాంగ్రెస్, టీడీపీలు ముస్లింలను రాజకీయంగా వాడుకున్నాయి..
- ఇమాం, మౌజాన్‌లకు గౌరవ వేతనాలు..
- మసీదులు, శ్మశాన వాటికల పురుద్ధరణకు నిధులు..
- రంజాన్ వేడుకను నూతన వస్త్రాలు, పెళ్లిళ్లలకు రూ.75116లు
- సీఎంకు మైనారిటీలు రుణపడి ఉంటారు..
- డిప్యూటీ సీఎం మహమూద్ అలీ...
- హాజరైన రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి

కొడంగల్, నమస్తే తెలంగాణ/ కోస్గి : మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని, ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇమాం, మౌజాన్‌లకు సీఎం కేసీఆర్ ప్రకటించిన గౌరవ వేతనాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ పోరాటానికి సీఎం కేసీఆర్ తన ప్రాణాలను అర్పించేందుకు సిద్ధపడ్డారని, ఆయన త్యాగానికి జంకిన కాంగ్రెస్ తెలంగాణను ప్రకటించిందన్నారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు 40 సంవత్సరాలుగా పాలన చేపట్టగా ఏనాడూ ఎటువంటి సంక్షేమ పథకాలను చేపట్టలేదన్నారు. గతంలో ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ ఉంటే దాన్ని కేసీఆర్ 12 శాతం అమలు చేసేందుకు ముందు కొచ్చినట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారికి సమన్యాయం పాటిస్తూ, వారి వారి అభివృద్ధికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. నిజాం కాలంలో మైనార్టీల అభివృద్ధి జరగలేదని, అంతకంటే పదిరెట్లు అధికంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల ద్వారా మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఉర్దూ భాషను రెండవ భాషగా పరిగణించి వన్నె తెచ్చిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో మొత్తం 204 మైనార్టీ సంక్షేమ గురుకులాలను ఏర్పాటు చేసి ఉర్దూ విద్యకు తోడ్పాటును అందిస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్నత చదువుల కోసం ప్రత్యేక నిధులు మం జూరు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నిజాం కాలంలో లేనటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, తెలంగాణను దేశం అనుసరించే స్థాయికి తీసుకురావడం కేవలం కేసీఆర్‌తోనే సాధ్యపడిందన్నారు. మసీదులు, శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మం జూరు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రంజాన్ వెడుకలకు పేద ముస్లింలకు నూతన వస్త్రాలు అందించడం, ఇఫ్తార్ విందులు ఇవ్వడం టీఆర్ఎస్ ప్రభుత్వానికే సాధ్యపడిందన్నారు. ముస్లిం సోదరిమణుల వివాహాలకు షాదీముబారక్ పథకం ద్వారా రూ. 75116లు అందిస్తున్నారని ధీమా వ్యక్తం చే శారు. ముఖ్యమంత్రికి ఉర్దూ అంటే చాలా అభిమానమని, ఆయన దాదాపు 50వేల ఉర్దూ పుస్తకాలను చదివినట్లు పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం సాహసించని విధంగా రాష్ట్రంలో కోతలు లేని 24 గంటల విద్యుత్ సరఫరాను అందిస్తున్న ఘనత దేశం మొత్తంలో తెలంగాణ రాష్ట్రానికే దక్కిందన్నారు. కొడంగల్ పట్టణంలో ముస్లిం వెల్ఫేర్ కాంప్లెక్స్ నిర్మాణానికి అడిగిన వెంటనే రూ.25లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా రూ. 50లక్షలు మంజూరు చేసేందుకు సీఎం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 102 మంది ఇమాం, మోజాన్‌లకు నెలకు రూ.వెయ్యి చొప్పున సంవత్సరానికి చెందిన రూ.12క్షల చెక్కును పంపిణీ చేశా రు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీం, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, జేసీ సంధ్యారాణి, సర్పంచ్ వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్, ఎంపీపీ కన్నం దయాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ గౌసన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల బలోపేతానికే ఆంగ్లబోధన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్ రోస్



చిన్నారితో కలెక్టర్

మహబూబ్‌నగర్ రూరల్ : పేదింటి పిల్లలు గొప్ప చదువులు చదివి ప్రయోజకులు కావలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. అందుకు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు కేంద్రాల్లో ఆంగ్లబోధన చేపడుతున్నట్లు వారు తెలిపారు. బుధవారం అర్బన్ సెంటర్లయిన గోవన్‌గడ్డ తండా, కోయనగర్-1 కేంద్రాలలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆంగ్లబోధనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్బన్ కేంద్రాలలో ఎంపిక చేసిన వాటిలో టీచర్లకు ఆంగ్లబోధనలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మరిన్ని కేంద్రాల టీచర్లకు కూ డా త్వరలలోనే ఆంగ్లబోధనలో శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. త్వరలోనే జిల్లా వ్యప్తంగా అన్ని కేంద్రాల్లో ఆంగ్ల బోధన చేపడుతామన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. అందులో భాగంగా అన్ని వర్గాలకు గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో విద్యను అభ్యసించాలంటే ఆంగ్లం తప్పనిసరి అన్నారు. చిన్నప్పటి నుంచే ఆంగ్లం చదివించే స్థోమత అన్ని వర్గాల ప్రజలకు ఉండదన్నారు. తోటి పిల్లలు ప్రైవేటు బడులకు పోయి ఆంగ్లం నేర్చుకుంటుంటే తట్టుకోలేని పేద తల్లిదండ్రులు అప్పులు చేసి తమ పిల్లలను ప్రైవేట్ బ డులకు పంపిస్తున్నారన్నారు. వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దాన్ని గుర్తించిన ప్రభు త్వం అంగన్‌వాడీలోనే పేద పిల్లలకు మంచి పౌష్టికాహారంతో పాటు మెరుగైన ఆంగ్లబోధన అందించడం జరుగుతుందన్నారు. చిన్నారులందరిని కేంద్రాలకు పంపించాలన్నారు. వారి ఉజ్వల భవిష్యత్ కేంద్రాలుగా అంగన్‌వాడీ కేంద్రాలు మారనున్నాయన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో శంకరా చారి, సీడీపీవో రేణుక, సూపర్‌వైజర్స్ మాధవి, దివ్యాసింగ్, నీలవేణి, అమృత, పద్మ, భారతమ్మ, రాములమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి జేసీగా కృష్ణాదిత్య



మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : నారాయణపేట సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణాదిత్య బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి జేసీగా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం జేసీగా విధులు నిర్వహించిన శివకుమార్‌నాయుడు హైదరాబాద్‌లో ప్లానింగ్ బోర్డు కార్యాలయానికి బదిలీ అయ్యారు. దీంతో కలెక్టర్ రొనాల్డ్‌రోస్ నారాయణపేట సబ్ కలెక్టర్ కృష్ణాదిత్యకు ఇన్‌చార్జి జేసీగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కృష్ణాదిత్య జేసీగా బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.

శుభాకాంక్షలు తెలిపిన కలెక్టరేట్ ఉద్యోగులు..

ఇన్‌చార్జి జేసీగా కృష్ణాదిత్య బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ ఏవో ప్రేమ్‌రాజ్, డీ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేష్, ఆయా సెక్షన్ల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.